సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం 29 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 211
పేజీలు: 08 | వెల: రూ.2:00



## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జీలు

**సుప్రీం సిఫారసులకు రాష్ట్రపతి ఆమోదం**

హైదరాబాద్,జులై28(సాక్ష్యం): తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జీలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్

మిగతా 2 లో..



## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

**కార్యకర్తలతో కలిస సమావేశాలు**
**జూలై 31నుంచి ఆగస్టు 6వరకు పర్యటనలు**

హైదరాబాద్,జులై28(సాక్ష్యం): తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం

మిగతా 2 లో..

# పహల్గామ్ ఉగ్రవాదుల హతం

- జమ్మూలోని దాచిగామ్ లో ఎదురుకాల్పులు
- నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టిన బలగాలు
- 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టిన బలగాలు..


శ్రీనగర్,జూలై28(సాక్ష్యం): జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు

మిగతా 2 లో..



# సత్తాచాటాం..

- ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం
- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్



న్యూఢిల్లీ,జులై28(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను

మిగతా 2 లో..



## ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా దివ్య దేశ్‌ముఖ్

ఫైనల్లో కోనేరు హంపి ఓటమి

అభినందించిన సిఎం రేంవత్ రెడ్డి

7 లో

## శాశ్వత నివాసంతోనూ స్థానికత


**100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట**
**ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై హైకోర్టు కీలక తీర్పు**

హైదరాబాద్,జులై28(సాక్ష్యం): ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తాత్కాలిక తీర్పును ఇచ్చింది. కేఎన్ఆర్‌యూహెచ్ఎస్ కౌన్సెలింగ్ దరఖాస్తుదారులను స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తుది తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్‌లో చేర్చాలని ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు తీర్పుతో సుమారు 100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట లభించింది. జూలై 30వ తేదీతో రిజిస్ట్రేషన్ ముగియనుండటంతో హైకోర్టు ఈ కీలక తీర్పు నిచ్చింది.

మిగతా 2 లో..

## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

- గతేడాది పోలిస్తే పెరిగిన వినియోగం
- సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్



హైదరాబాద్,జులై28(సాక్ష్యం): గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్

మిగతా 2 లో..

# 42 శాతం బీసీ రిజర్వేషన్లకై పోరాడుతాం

- బీసీలకు రిజర్వేషన్లపై ఢిల్లీకి వెళ్తాం
- శాసన సభలో బీజేపీ ఆమోదం తెలిపింది
- మంత్రివర్గ సమావేశంలో మంత్రి పొన్నం
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం!



హైదరాబాద్,జులై28(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి వెళ్లనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రిజర్వేషన్లకు శాసనసభలో ఆమోదం తెలిపిన బీజేపీ, ఢిల్లీలో అడ్డుకుంటోందని ఆరోపించారు.ఆగస్టు 5, 6, 7 తేదీలలో రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరేవారందరూ తమతో కలిసి ఢిల్లీకి రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ సహా రాష్ట్రంలోని అన్ని పార్టీలలో ఉన్న బీసీ నాయకులు బీసీ రిజర్వేషన్ల కోసం సహకరించాలని

మిగతా 2 లో..



# పరిహారం ఎక్కడ?

- యాజమాన్యాన్ని కాపాడుతున్న రేవంత్ రెడ్డి?
- ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..?
- సిగాచీ కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి?
- ప్రమాద బాధిత కుటుంబాలకు అందని సాయం
- కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు
- కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌లో హరీశ్‌రావు నిరసన

సంగారెడ్డి,జూలై28(సాక్ష్యం): సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.

మిగతా 3 లో..

# మోడీ కాదు.. రాహుల్ కన్వర్టెడ్

- కులగనన అంతా తప్పుల తడక
- రాబోయే ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట
- బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు



హైదరాబాద్,జులై28(సాక్ష్యం): మోడీని న్వర్టెడ్ బీసీ అని రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు-కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు

మిగతా 3 లో..

## ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

- ఎకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలు
- అధికారులతో సమీక్షలో మంత్రులు తుమ్మల, జూపల్లి



హైదరాబాద్,జులై28(సాక్ష్యం): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొహిబిషన్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం

మిగతా 3 లో..

## సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్

**బిఆర్ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్**

హైదరాబాద్,జూలై28(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత యూటర్న్ తీసుకున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు

మిగతా 3 లో..



# సంపాదకీయం

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్ధతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# పహల్గామ్ ఉగ్రవాదుల హతం



మొదటిపేజీ తరువాయి..

అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు. ఆపరేషన్ మహాదేవ్'ను చేపట్టాయి. ఉగ్రవాదుల షెల్టర్‌పై కాల్పులు జరిపాయి. ఈ దాడిలో సులేమాన్ సహా.. ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. డ్రోన్ కెమెరాల ద్వారా.. ఉగ్రవాదులను గుర్తించినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలిలో రెండు ఏకే-47 తుపాకులు, ఒక ఎం4 కార్బైన్, 17 గ్రనేడ్లు, తూటాలు, చైనాకు చెందిన శాటిలైట్ కమ్యూనికేషన్ పరికరాలు, ఇతర సామగ్రిని భద్రతాబలగాలు సీజ్ చేశాయి. ఉగ్రవాదులు కోలుకునేలోపే.. భద్రతాబలగాలు ఆపరేషన్‌ను పూర్తిచేసినట్లు తెలుస్తోంది. కాగా.. పహల్గాం ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన పర్వీజ్ అహ్మద్ జోథార్, బషీర్ అహ్మద్‌లను పోలీసులు గత నెలలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే..! అయితే.. 'ఆపరేషన్ మహాదేవ్' గురించి భద్రతాబలగాలు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మృతదేహాల పోస్టుమార్టం పూర్తయ్యాక.. వారిని సులేమాన్, అబూహమ్జా, యాసిర్‌గా తేలితే.. అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న భద్రతా దళాలను నార్తర్న్ కమాండ్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ అభినందించారు. పాక్ ఆర్మీకి చెందిన స్పెషల్ సర్వీస్ గ్రూప్‌లో పనిచేసిన సులేమాన్.. ఆ తర్వాత లష్కరే తాయిబా శిక్షణ పొందాడు. 2023లో భారత్‌లోకి చొరబడ్డాడు. బారాముల్లా సహా.. పలు ఉగ్రదాడులకు ఇతడు నాయకత్వం వహించాడు. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రదాడి జరిపి.. 26 మందిని పొట్టనబెట్టుకున్నాడు. ఈ దాడికి ఎల్ఈటీ అనుబంధ ద రెసిస్టెన్స్ ఫ్రంట్ బాధ్యత వహించింది. అప్పట్లోనే ఉగ్రవాదులను భద్రతాబలగాలు ట్రాక్ చేసినా.. వారు అడవుల్లో తప్పించుకున్నారు.

# సత్తాచాటాం..

మొదటిపేజీ తరువాయి..

మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు.

తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమాధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జీలు

మొదటిపేజీ తరువాయి..

ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు- మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జులు.. ఇక, అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమితులయ్యారు.

# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి.పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటుంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్లకై పోరాడుతాం



మొదటిపేజీ తరువాయి..

కోరారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా రాష్ట్రంలో కులగణన చేశామని అన్నారు. ఎన్నికలు ఆలస్యమైతే స్థానిక సంస్థల నిధులకు చాలా ఇబ్బంది అవుతుందని ఆయన అన్నారు. అనంతరం మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరిలతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. "రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుటుంబాలవారీగా సర్వే చేశాం. సర్వే నివేదికను సబ్ కమిటీ ద్వారా పరిశీలింపజేశాం. ఏడాదిలోపులోనే క్యాబినెట్ కూడా దానిని ఆమోదించింది. ఆ తర్వాత మార్చిలో.. స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను అన్ని పార్టీల సహకారంతో శాసనసభలో ఆమోదించాం. వాటిని మార్చి 22న గవర్నర్ ఆమోదం కోసం పంపాం. మార్చి 30న గవర్నర్ వాటిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అదే సమయంలో, పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తూ ఈనెల 10న ఆర్డినెన్స్‌ను తయారు చేసి, 14న గవర్నర్‌కు పంపించాం. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపినందున.. ఈ ఆర్డినెన్స్‌ను ఆమోదించాల్సిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేశాం. దీనిని కూడా ఆయన రాష్ట్రపతికి పంపించినట్లు మాకు సమాచారముంది. తప్పకుండా సానుకూల నిర్ణయం వస్తుందని వేచి చూస్తున్నాం" అని పొన్నం ప్రభాకర్ వివరించారు. అందుకే మూడు రోజులపాటు ఢిల్లీలో ఉండి, రాష్ట్రపతిని కలవాలని క్యాబినెట్‌లో నిర్ణయించామని తెలిపారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలు, పార్టీకి చెందిన 100 మంది ఎంపీలం రాష్ట్రపతిని కలవాలనుకుంటున్నామని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులందరం ఢిల్లీకి వెళు తున్నామని, బీసీ మేధావులు, బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. 42% రిజర్వేషన్లు ఆశించే ప్రతి బీసీ బిడ్డా ఢిల్లీకి రావాలని విజ్ఞప్తి చేశారు."స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ హైకోర్టు తేదీలను ప్రకటిస్తోంది. కేంద్రం నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధులు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి ద్వారా బిల్లులను ఆమోదింపజేయాలని కేంద్రాన్ని క్యాబినెట్ ముక్త కంఠంతో కోరుతోంది. రాష్ట్రంలో అర్వింద్, బండి సంజయ్, ఈటల రాజేందర్, కృష్ణయ్య, లక్ష్మణ్ వంటి ఐదుగురు బీజేపీ బీసీ ఎంపీలున్నారు. పాయల్ శంకర్ బీసీ ఎమ్మెల్యేగా ఉన్నారు. రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లులను ఆమోదింపజేసుకురమ్మని వీరందరినీ అడుగుతున్నాం" అని పొన్నం విజ్ఞప్తి చేశారు. కానీ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వంటివారు విమర్శిస్తున్నారని, వాటిని బీజేపీ బీసీ నేతలు ఖండిస్తారనుకున్నామని వ్యాఖ్యానించారు. 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో శాసన సభ, ఇతర వేదికలపై అందరికీ విజ్ఞప్తి చేశామని, కానీ.. రాజకీయ పార్టీలు అహేతుకంగా ఉంటున్నాయని, నిజాయితీగా వ్యవహరించడం లేదని తప్పుబట్టారు. శాసన సభలో బిల్లులకు ఆమోదం తెలిపి.. ఢిల్లీకి వెళ్లేసరికి మోకాలడ్డుతున్నాయని, కడుపులో కత్తులు పెట్టుకుని, అలుముకుని చంపాలని ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయంగా బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని, అయినా... కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. "ఇది ఎవరికీ వ్యతిరేకం కాదు. కిషన్ రెడ్డి స్థానంలో బీసీకి మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారు. కిషన్‌రెడ్డే మంత్రిగా ఉండాలి. కానీ.. బీసీ రిజర్వేషన్లకు మద్దతివ్వాలి. దీనికి ఆర్.కృష్ణయ్య నాయకత్వం వహించాలి. మీ పార్టీ ఎంపీలను ఒప్పించి, ఢిల్లీకి తీసుకురావాలి. మాకు భేషజాలు లేవు. మీ వద్దకు రావడానికి సిద్ధంగా ఉన్నాం" అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వంకంటే బీసీ నాయకులపైనే ఎక్కువ బాధ్యత ఉందని, దీనికి సహకరించాలని పేరుపేరునా కోరుతున్నామని అన్నారు. "మేం అవివేకంగా 42 శాతం కావాలని అడగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా సర్వే చేసింది. విమర్శలు రాకుండా మరోసారి నమోదు చేసింది. క్యాబినెట్ చర్చించింది. అయితే, బిల్లులకు రాష్ట్రపతి వద్ద కాలయాపన జరుగుతోంది. వాటిని త్వరగా ఆమోదించాలని కోరుతున్నాం" అని వ్యాఖ్యానించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కల్పనతోనే 50 శాతం పరిమితి తొలగిపోయిందని, ప్రస్తుతం బీసీలకు 29 శాతం, ఎస్సీలకు 15, ఎస్టీలకు 10%, ఈడబ్ల్యూఎసలకు 10% చొప్పున మొత్తం 64% రిజర్వేషన్లు నడుస్తున్నాయని వివరించారు.'50 శాతం పరిమితి గురించి రాంచందర్‌రావు మాట్లాడుతున్నారు. కానీ, ఎంపిరికల్ డేటా ఉంటే.. రాష్ట్రాలు ముందుకు వెళ్లొచ్చని ఇందిరా సాహ్ని కేసులో స్పష్టంగా చెప్పారు" అని మంత్రి పొన్నం గుర్తు చేశారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని రాంచందర్‌రావు వంటివారు ఇప్పుడు మాట్లాడుతున్నారని, మరి, శాసన సభలో బిల్లులను ఆమోదించినప్పుడు ఆ విషయం బీజేపీ నాయకులకు తెలియదా? అని నిలదీశారు. అసెంబ్లీలో మద్దతు ఇచ్చినందుకు రాంచందర్‌రావు అయినా బీజేపీ ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సీఎం అంటూ ప్రకటించారని, శాసనసభాపక్ష నేత పదవిని బీసీకి ఇవ్వలేదని, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నేత ఉంటే తొలగించారని తప్పుబట్టారు. కిషన్ రెడ్డిని రాజీనామా చేయాలని అడగడం లేదని, రిజర్వేషన్లకు మద్దతివ్వాలని కోరుతున్నామని అన్నారు.గతంలో పదేళ్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ బీసీలకు తీరని ద్రోహం చేశారని క్యాబినెట్ ఆక్షేపించింది. "అన్ని సామాజిక వర్గాల రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటకూడదని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో ప్రత్యేక నిబంధనను పొందుపర్చారు. కేసీఆర్ తెచ్చిన ఈ చట్టం బీసీల రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారింది. కేసీఆర్ బీసీలకు చేసిన ద్రోహాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం.. జూలై 10న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆ చట్టాన్ని సవరించాలని నిర్ణయం తీసుకుంది. చట్ట సవరణ చేస్తూ ఆర్డినెన్సు తీసుకురావాలని తీర్మానించింది. చట్టంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ నిబంధనను ఎత్తివేసేలా సవరణ ఆర్డినెన్స్ ఫైలును ఈనెల 14న గవర్నర్‌కు పంపింది. గవర్నర్ దీనిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించినట్లు ప్రభుత్వానికి సమాచారం అందింది. అందుకే, రెండు బిల్లులు, ఆర్డినెన్సును వెంటనే ఆమోదించాలని రాష్ట్రపతికి క్యాబినెట్ విజ్ఞప్తి చేస్తోంది" అని ప్రభుత్వం ఓ ప్రకటనలో వివరించింది.

## శాశ్వత నివాసంతోనూ స్థానికత

మొదటిపేజీ తరువాయి..

శాశ్వత నివాసంతోనూ స్థానికత మంజూరు చేయాలని కోర్టు అభిప్రాయపడింది. గత ఏడాది ఇచ్చిన హైకోర్టు ఆర్డర్స్ ఫాలో కావాలని ఆదేశించింది. కాగా, జూలై 15వ తేదీన విడుదలైన ప్రాస్పెక్టస్, నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్‌లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదిజులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లు-గా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# పరిహారం ఎక్కడ?

మొదటిపేజీ తరువాయి..

ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారులు చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచి పరిశ్రమలో పేలుళ్ల సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నామని బాధితులు కన్నీరు పెట్టు-కుంటు-న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉంటారంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటు-ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు-ంబీకులు అంటు-న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు.

చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచీ ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నా. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు-ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోకపోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్లు తెరవాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.


# మోడీ కాదు.. రాహుల్ కన్వర్టెడ్

మొదటిపేజీ తరువాయి..

రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కగా ఒక్క బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్టుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ది చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలెక్షన్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడారో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగ్ అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్

మొదటిపేజీ తరువాయి..



మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే , సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు- నేటికి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేట-వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు- ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో (విచారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీ-సులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు- సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌పై ప్రవీణ్ కుమార్ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు సిట్ అధికారులు. యాపిల్ మొబైల్‌కి అలర్ట్ మెసేజ్ రావడంతో గతంలో ఫిర్యాదు చేశానని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఆత్మహత్యకు పాల్పడబోయిన యువకుడు

## మాటల్లో పెట్టి కాపడిన హైడ్రా సిబ్బంది
## అభినందించిన హైడ్రాకమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,జులై28(సాక్ష్యం): దుర్గంచెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బంది తిరుపతియాదవ్, సంతోష్‌చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు దుర్గంచెరువు తీగల వంతెన అంచున నిలబడి చెరువులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. అక్కడే విధుల్లో ఉన్న డీఆర్‌ఎఫ్ సిబ్బంది కాపాడింది. రామిరెడ్డిని మాటల్లోపెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అక్కడే విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై వీరు నిలుచుండగా.. రంధ్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేందుకు యత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతిడిని దూకకుండా మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు- ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

# ప్రేమవ్యవహారంలో విషాదం

## అక్కను చంపిన తమ్ముడు

రంగారెడ్డి,జులై28(సాక్ష్యం): పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి మందలించిన యువకుడు ఆ అమ్మాయికి తిరిగి ఫోన్ చేయడమే పాపమైంది. నలుగురిలో మన పరువు తీసినవాడు ఫోన్ ఎందుకు చేశాడని ఆగ్రహించిన తమ్ముడు అక్కను హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలో కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన దేశాల రాఘవేందర్ మేస్త్రీ పనులు చేస్తూ కుటు-ంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే రాఘవేందర్ కుమార్తె రుచిత (21) అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేష్ ప్రేమించింది.ఈ విషయమై పంచాయతీ పెట్టి ఇకపై అమ్మాయితో మాట్లాడవద్దని ఒప్పందం చేసుకున్నారు. అయితే రుచితకు దినేష్ ఫోన్ చేసి మాట్లాడుతుండగా గమనించిన ఆమె తమ్ముడు రోహిత్ మన పరువు తీసినవాడితో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు-చేసుకుంది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన తమ్ముడు అక్క రుచితను చంపి ఉంటాడని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని వెళ్లిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు

న్యూఢిల్లీ,జులై28(సాక్ష్యం): భారత్-పాక్ మధ్య ఇటీవల జరిగిన కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం ఎంతమాత్రం లేదని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చలో జైశంకర్ పాల్గొంటూ.. కాల్పుల విరమణకు సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని చెప్పారు. అమెరికా మధ్యవర్తిత్వంపై వస్తున్న ఊహాగానాలను కొట్టివేశారు. ఏప్రిల్ 22- జూన్ 17 మధ్య ప్రధానమంత్రి మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణలు జరగలేదని సభకు వివరించారు. భారత్-పాక్ మధ్య డైరెక్ట్ కమ్యూనికేషన్ అనంతరమే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చినట్టు- చెప్పారు. ఇందులో మూడో పార్టీ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కాల్పులపై భారత్ విరుచుకుపడటంతో కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నాంటూ పాక్ నుంచి భారత ప్రభుత్వానికి ఫోన్ కాల్స్ వచ్చాయని, అయితే ప్రొటోకాల్ ప్రకారం ఇలాంటి సమాచారం అధికారికంగా పాకిస్థాన్ డీజీఎంఓ నుంచి రావాలని ఇండియా పట్టు-పట్టిందని జైశంకర్ సభకు తెలిపారు. లష్కరే తొయిబా ప్రాక్సీ అయిన ది రెసిస్టెంట్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించడం వెనుక భారత దౌత్యానికి క్రెడిట్ దక్కుతుందని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదానికి చిరకాలంగా పాకిస్థాన్ మద్దతిస్తున్న విషయాన్ని ఇండియా బలంగా ప్రపంచ దేశాల ముందుకు తీసుకువెళ్లిందన్నారు. ప్రపంచానికి పాకిస్థాన్ నిజస్వరూపం వెల్లడించడంలో సక్సెస్ అయ్యామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించేది లేదనే విధానాన్ని ఇండియా అనుసరిస్తోందన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై పోరు కేవలం ఆపరేషన్ సిందూర్‌కు పరిమితం కాదని, దేశ ప్రజలు, వారి ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు. జాతీయ భద్రతపై భారత్ దృఢ వైఖరి కొనసాగిస్తుందని, పాకిస్థాన్ జాతీయులకు వీసా ఆంక్షలు కొనసాగుతాయని వివరించారు. ఉగ్రవాదం ముప్పును ఎదుర్కొనేందుకు అనుసరిస్తు విస్తృత వ్యూహంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# గద్వాల పత్తిరైతులకు 700 కోట్ల బకాయిలు

## వెటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం
## నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలస్యంపై ఆగ్రహం
## మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో తుమ్మల సమీక్ష



హైదరాబాద్,జులై28(సాక్ష్యం): జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు-రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఏ కృష్ణమోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటు-ందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఏ కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పల్గామ్ దాడి ఉగ్రవాది హతం


## పార్లమెంట్ చర్చలో బిజెపి ఎంపి బైజయంత్

న్యూఢిల్లీ,జులై28(సాక్ష్యం): జమ్మూకశ్మీర్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న యాంటీ- టెర్రర్ అపరేషన్ లో పహల్గాం ఉగ్రదాడితో ప్రమేయం ఉన్న ఒక టెర్రరిస్టును బలగాలు మట్టుబెట్టినట్టు బీజేపీ ఎంపీ బైజయంత్ జే పాండా లోక్‌సభకు తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌పై సోమవారంనాడు ప్రత్యేక చర్చలో ఆయన పాల్గొంటూ, ఆపరేషన్ సింధూర్‌పై ఒకవైపు సభలో చర్చజరుగుతుండగా మరోవైపు ఆపరేషన్ మహదేవ్ నడుస్తోందని, ఈ ఆపరేషన్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. వీరిలో ఒక ఉగ్రవాదికి పహల్గాం ఉగ్రదాడితో ప్రమేయం ఉందని వివరించారు. ఆపరేషన్ సింధూర్ హైలైట్స్‌ను జే పాండా వివరిస్తూ, భారత వాయిసేన పాక్‌లోని 11 వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని, 20 శాతం పాక్ వాయిసేన ఆస్తులను ధ్వంసం చేసిందని చెప్పారు. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టినట్టు- చెప్పారు. ఈ దాడులను పాకిస్థాన్ తిప్పికొట్టడంలో విఫలమైందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాక్ వైఫల్యాన్ని విపక్షాలు గుర్తించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఉగ్ర ఘటనలను జే పాండా గుర్తు చేస్తూ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇలాంటి ఘటనలకు దీటు-గా సమాధానం ఇవ్వలేకపోయాయని అన్నారు. ఇంతకుముందు తరచూ పాక్ ప్రేరేపిత దాడులు ఇండియాపై, ప్రజలపై జరిగేవని, 2005లో ఢిల్లీ వరుస పేలుళ్లు, 2006లో వారణాసి బాంబింగ్స్ జరిగినప్పుడు కేవలం మాటలతోనే సరిపుచ్చారని అన్నారు.

# గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

## అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలు
## గిరిజన సలహా మండలి సమావేశంలో మంత్రి అడ్లూరి

హైదరాబాద్,జులై28(సాక్ష్యం): గిరిజన సలహా మండలి గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలిస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ సమావేశం ద్వారా ఆయా లక్ష్యాలను సాధించడం ద్వారా గిరిజనులకు న్యాయం చేసే అవకాశం దక్కిందని అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ గిరిజన సంక్షేమ శాఖలో సోమవారం 7వ గిరిజన సలహా మండలి సమావేశం జరిగింది. రాజ్యాంగబద్ధమైన ఈ సలహా మండలిలో 16 అజెండా అంశాలతో పాటు- పలు అదనపు అజెండా అంశాల మీద చర్చ జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్



కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అందరు గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, -ట్రైకార్, జేసీసీ ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈసమావేశంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైన సలహా మండలి సభ్యులు చర్చించి సలహాలిచ్చిన అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకున్నామని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులు ఇంకా కొత్త అజెండాలు ఇస్తే వాటిని తర్వాత వచ్చే గిరిజన సలహా మండలి అజెండా అంశాలుగా చేరుస్తామన్నారు. ఈ రోజు చర్చించిన అంశాలు కొన్నింటిని పరిష్కరించుకోవడానికి ప్రధానమంత్రి సమయం తీసుకొని కలుస్తామన్నారు. సమావేశంలో పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గిరిజనులందరికీ అవసరాన్నిబట్టి కేటాయింపులు జరగాలని, ప్రత్యేకించి ఆదిమవాసులకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించాలని, ఐటీడీఏలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప సభాపతి రామచంద్రు నాయక్, ఎంపీలు గొడం నగేశ్, బలరాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్, అదనపు సంచాలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బనకచర్ల పనులు చేపట్టలేదు

న్యూఢిల్లీ,జులై28(సాక్ష్యం): పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ-రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు- తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

తార్నాక బ్రాంచ్, 12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్ తార్నాక, స్ట్రీట్ నం.01, హైదరాబాద్-500017

అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]
**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 9(1)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.
ఇందుమూలముగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా **శ్రీ బత్తిని రాజ్‌కుమార్ గౌడ్ (రుణగ్రహీత)** మరియు **శ్రీమతి బత్తిని మాధవి (సహ రుణగ్రహీత)** నుండి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన **రూ. 60,50,000/- (రూపాయలు అరవై లక్షల యాభై వేలు మాత్రమే) 28-07-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను రాబట్టుకొనేందుకు **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్,** తార్నాక బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం 02-09-2025న ఇ-వేలం నిర్వహించబడుతుంది. రిజర్వ్ ధర **రూ.62,00,000/- (రూపాయలు అరవై రెండు లక్షలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ. 6,20,000/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే).**

**స్థిరాస్తి సంక్షిప్త వివరణ**
తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, ఎల్.బి. నగర్ మునిసిపాలిటీ, జిహెచ్ఎంసి ఎల్.బి. నగర్ సర్కిల్, ఉప్పల్ మండలం, నాగోల్ గ్రామం, సాయి నగర్, బ్లాక్ నెం.4, ప్లాట్ నెం.2 పార్ట్, సర్వే నెం.102/5/AA లో, ఇంటి నెం.2-3-332/10/1 లో 93 చదరపు గజాలు లేదా 77.74 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, మొత్తం RCC ప్లింత్ వైశాల్యం 1200 చదరపు అడుగులు (అంటే గ్రౌండ్ ఫ్లోర్ 600 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు 600 చదరపు అడుగులు) గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ తో ఉన్న ఇంటి యావదాస్తి మరియు సరిహద్దు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 30 అడుగుల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.2 పార్ట్, పశ్చిమం: పొరుగువారి భూమి
తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్ : ఏమీ లేవు
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ https://www.canfinhomes.com/SearchAuction.aspxలో అందించబడ్డాయి.

తేది: 28-07-2025
ప్రదేశం: తార్నాక, సికింద్రాబాద్
సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీస్, వరంగల్

**[రూల్ 8 (1)] సర్ఫేసి నిబంధనల ప్రకారం స్వాధీనం నోటీసు**

అయితే, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద, మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3 తో చదవబడిన సెక్షన్ 13 (2) మరియు 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **రుణగ్రహీత:** శ్రీమతి మద్దోజు మణి భర్త లేట్ సత్యనారాయణ ఇంటి నం. 8-3-32, యుపిహెచ్ కాలనీ, ఖానాపురం హవేలీ ఖమ్మం-507001. **సహరుణగ్రహీత:** శ్రీ మద్దోజు రమేష్ తండ్రి లేట్ సత్యనారాయణ ఇం.నం.8-3-32, యుపిహెచ్ కాలనీ, ఖానాపురం హవేలీ ఖమ్మం-507001 వారిని నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని 07.05.2025 నాటికి **రూ. 383529.76 (రూపాయలు మూడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది మరియు డెబ్బై ఆరు పైసలు)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీ, 07.05.2025 నుండి ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను తిరిగి చెల్లించాల్సిందిగా **07.05.2025**న డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.
రుణగ్రహీత మొత్తం బకాయిలను **రూ. 383529.76 (రూపాయలు మూడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది మరియు డెబ్బై ఆరు పైసలు)** చెల్లించడంలో విఫలమైనందున ఈ చట్టంలోని సెక్షన్ 13 (4) కింద, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002లోని రూల్ 8తో పాటు చదవబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని **28 జులై 2025**న స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత, హామీదారు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
రుణగ్రహీత మరియు ముఖ్యంగా హామీదారు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **రూ. 383529.76 (రూపాయలు మూడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది మరియు డెబ్బై ఆరు పైసలు)** (ఇది 07.05.2025 నాటికి చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీని సూచిస్తుంది) ప్లస్ 07.05.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలకు లోబడి ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీతలు దృష్టి సారించాలని కోరుతున్నాము.
**స్థిరాస్తి వివరణ: ఐటమ్ నం. 1:** శ్రీమతి మద్దోజు మణి పేరుతో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఖమ్మం వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 5784/2010 తేది 26/08/2010 ప్రకారం ఖానాపురం హవేలీ ఖమ్మం వద్ద ఉన్న సర్వే నం. 318, ప్లాట్ నం. 2, రెసిడెన్షియల్ ప్రాపర్టీ నం. 8-3-1/బి/7లోని 86.66 చ.గజాలు లేదా 72.45 చ.మీటర్ల మొత్తం. సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి

**ప్రాపర్టీ షెడ్యూల్**

| క్ర. సం. | సర్వే నం/ఖాతా నం/ ఇంటి నం. | విస్తీర్ణం/ ల్యాండ్ ఏరియా/బిల్డింగ్ | లొకేషన్ ఉప జిల్లా/ సరిహద్దులు/జిల్లా/గ్రామం/ మున్సిపాలిటీ మొదలైనవి | సరిహద్దులు |
|---|---|---|---|---|
| 1 | ప్లాట్ నం.2 సర్వే నం. 318 | రెసిడెన్షియల్ ప్రాపర్టీ విస్తీర్ణం 86.66 చ.గజాలు లేదా 72.45 చ.మీటర్లు | ఖానాపురం హవేలీ ఖమ్మం వద్ద | ఉత్తరం: వేగి శ్రీనివాస రావు యొక్కప్లాట్ నం.2 పార్ట్, దక్షిణం: ప్లాట్ నం.2 పార్ట్, తూర్పు: 30 ఫీట్ వైడ్ రోడ్, పడమర: ఇతరుల ఖాళీ స్థలం |

**డాక్యుమెంట్ వివరాలు**

| క్ర.సం. | తేది | వివరాలు |
|---|---|---|
| 1 | 11.08.2010 | MODT Doc No 5784/10 |
| 2 | 12.10.2011 | MODT Doc No 6951/2011 |
| 3 | 14.08.2014 | MODT Doc No 6045/2014 |

తేది: 28-07-2025
అధీకృత అధికారి

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీస్, వరంగల్

**[రూల్ 8 (1)] సర్ఫేసి నిబంధనల ప్రకారం స్వాధీనం నోటీసు**

అయితే, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద, మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3 తో చదవబడిన సెక్షన్ 13 (2) మరియు 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **రుణగ్రహీత:** 1. శ్రీమతి కుకట్ల లక్ష్మి భర్త కుకట్ల వెంకటేశ్వర్లు, ఇం.నం.6-3-7/బి, బ్యాంక్ కాలనీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఎస్‌బిఐ ఎదురుగా, ఇల్లందు క్రాస్ రోడ్, ఖమ్మం-507001 శాశ్వత చిరునామా: పింజర మడుగు గ్రామం, కామేపల్లి మండలం, ఖమ్మం - 507122
**2.** శ్రీ కుకట్ల వెంకటేశ్వర్లు తండ్రి నారాయణ ఇం.నం 6-3-7/బి, బ్యాంక్ కాలనీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా, ఎస్‌బిఐ ఎదురుగా, ఇల్లందు క్రాస్ రోడ్, ఖమ్మం- 507001 శాశ్వత చిరునామా: పింజర మడుగు గ్రామం, కామేపల్లి మండలం, ఖమ్మం - 507122 వారిని నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని 07.05.2025 నాటికి **రూ. 327605.99 (రూపాయలు మూడు లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల ఐదు మరియు తొంబై తొమ్మిది పైసలు)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీ, 07.05.2025 నుండి ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను తిరిగి చెల్లించాల్సిందిగా 07.05.2025న డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.
రుణగ్రహీత మొత్తం బకాయిలను **రూ. 327605.99 (రూపాయలు మూడు లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల ఐదు మరియు తొంబై తొమ్మిది పైసలు)** చెల్లించడంలో విఫలమైనందున ఈ చట్టంలోని సెక్షన్ 13 (4) కింద, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002లోని రూల్ 8తో పాటు చదవబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని **28 జులై 2025**న స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత, హామీదారు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
రుణగ్రహీత మరియు ముఖ్యంగా హామీదారు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **రూ. 327605.99 (రూపాయలు మూడు లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల ఐదు మరియు తొంబై తొమ్మిది పైసలు)** (ఇది 07.05.2025 నాటికి చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీని సూచిస్తుంది) ప్లస్ 07.05.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలకు లోబడి ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీతలు దృష్టి సారించాలని కోరుతున్నాము.
**స్థిరాస్తి వివరణ: ఐటమ్ నం. 1:** i) శ్రీమతి కుకటాల లక్ష్మి భర్త కుకటాల వెంకటేశ్వర్లు పేరుతో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఖమ్మం వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 1367/1997 తేది 07/04/1997 ప్రకారం ఖమ్మం జిల్లా పరిషత్, ఖమ్మం వద్ద ఉన్న 194.44 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస ఓపెన్ ప్లాట్ యొక్క యావత్తు. సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి

**ప్రాపర్టీ షెడ్యూల్**

| క్ర. సం. | సర్వే నం/ఖాతా నం/ ఇంటి నం. | విస్తీర్ణం/ ల్యాండ్ ఏరియా/బిల్డింగ్ | లొకేషన్ ఉప జిల్లా/ సరిహద్దులు/జిల్లా/గ్రామం/ మున్సిపాలిటీ మొదలైనవి | సరిహద్దులు |
|---|---|---|---|---|
| 1 | సర్వే నం. 122కు చెందిన ప్లాట్ | రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్, విస్తీర్ణం 194.44 చ.గజాలు 162.57 చ.మీటర్లు | ఖమ్మం జిల్లా పరిషత్, ఖమ్మ | ఉత్తరం: కె. ఇస్తారి మరియు ఇతరుల సైట్ దక్షిణం: 30 ఫీట్ వైడ్ రోడ్ తూర్పు: ప్లాట్ నం. 7 పార్ట్, పడమర: ప్లాట్ నం. 4 మరియు 5 |

i) శ్రీమతి కుకటాల లక్ష్మి భర్త కుకటాల వెంకటేశ్వర్లు పేరుతో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఖమ్మం వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 4474/2013 తేది 29/05/2023 ప్రకారం కోయచలక, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం వద్ద ఉన్న సర్వే నం. 195/ఎ, ప్లాట్ నం.41లోని రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్ 200.00 చ.గజాలు 167.22 చ.మీటర్ల యావత్తు

**ప్రాపర్టీ షెడ్యూల్**

| క్ర. సం. | సర్వే నం/ఖాతా నం/ ఇంటి నం. | విస్తీర్ణం/ ల్యాండ్ ఏరియా/బిల్డింగ్ | లొకేషన్ ఉప జిల్లా/ సరిహద్దులు/జిల్లా/గ్రామం/ మున్సిపాలిటీ మొదలైనవి | సరిహద్దులు |
|---|---|---|---|---|
| 1 | సర్వే నం. 195/ఎ ప్లాట్ నం.41 | రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్, విస్తీర్ణం 200.00 చ.గజాలు 167.22 చ.మీటర్లు | కోయచలక, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం వద్ద | తూర్పు: 33 ఫీట్ రోడ్ దక్షిణం: ప్లాట్ నం. 42 పడమర: ప్లాట్ నం. 35 ఉత్తరం: ప్లాట్ నం.40 |

**డాక్యుమెంట్ వివరాలు**

| క్ర.సం. | తేది | వివరాలు |
|---|---|---|
| 1 | 07/04/1997<br>29/05/2023 | ఒరిజినల్ సేల్ డీడ్ నం. 1367/1997<br>ఒరిజినల్ సేల్ డీడ్ నం. 4474/2013 |
| 2 | 24.07.2024 | ఎల్ఆర్ఎస్ రిపోర్ట్ కె.వి.ఎస్.ఎల్. నరసింహారావు ద్వారా |

తేది: 28-07-2025
అధీకృత అధికారి

# షాదీఖానా నిర్మాణం మూన్నాళ్ళ ముచ్చటే..

## - మధ్యలోనే నిలిచిన నిర్మాణంం- నిరాశలో ముస్లిం మైనారిటీలు

మెట్ పల్లి(సాక్ష్యం న్యూస్): పట్టణంలో షాదీఖానా నిర్మాణంపకలాగానేపమిగిలింది. నిర్మాణం పనులు నిలిచిపోయి సంవత్సరన్నర గడుస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదు. నిర్మాణం స్థానిక మైనార్టీ నాయకులు కలిసి షాదీఖానాకు స్థలం, నిధులు మంజూరుచేయాలని కోరారు. ఇందుకు ఆయన వెంటనే మైనార్టీ సంక్షేమశాఖ నుంచి రూ. 10 లక్షల నిధులను మంజూరు చేశారు. స్థలం గోడల వరకు నిర్మాణం చేసి నిధులు మంజూరు కావడం లేదని కాంట్రాక్టర్ చేతులెత్తివేయడం తో షాది ఖానా నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచాయి.మెట్ పల్లి పట్టణంలో అత్యధిక సంఖ్యలో



పూర్తయితే పేద, మధ్యతరగతి ముస్లిం లకు ఉపయోగకరంగా ఉ ంటుందని భావించిన వారికి నిరాశ ఎదురైంది నిలచిన నిర్మాణ పనులు ఎప్పుడూ ప్రారంభం అవుతాయో అని ముస్లిం మైనార్టీ ప్రజలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. 2005 ఏప్రిల్ 17న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నగరబాటలో భాగంగా మెట్ పల్లి పట్టణంలో పర్యటించారు. ఆ సమయంలో ఎంపిక చేయడంతో. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 60 లక్షలు మంజూరు చేసింది. 2006లో అప్పటి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు భూమి పూజ సైతం చేశారు.2022 ఏప్రిల్ 1 వ తేదీన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరోమారు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఎదురుచూపులతో నత్తనడకన పనులు ప్రారంభమయ్యాయి.చుట్టూ ముస్లింలు ఉన్నారు. ఇందులో ఎక్కువగా పేద కుటుంబాలే ఉ న్నాయి. షాదీఖానాతో ఈ కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎన్నికల్లో వారిని ఆకట్టుకోవడానికి షాదీఖానా నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని నేతలు హామీ ఇస్తున్నారు. కానీ గెలిచిన అనంతరం దానిని పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. అలాగే ముస్లిం పెద్దలు సైతం పలుమార్లు ముఖ్యమైన ప్రజాప్రతినిధులను కలిసి నిర్మాణ పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. పలు సందర్భాల్లో కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు చేపట్టిన అర్ధాంతరంగా నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ముస్లిం మైనార్టీల నుండి సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### ముస్లిం మైనార్టీలకు నిరాశ

వివాహ వేడుకలను జరుపుకోవడానికి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాదీఖానా నిర్మాణం పూర్తయితే తక్కువ ఖర్చులో వివాహ వేడుకలను జరుపుకోవాలని భావిస్తున్న ముస్లిం మైనార్టీ ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. ఎన్నో ఏళ్లుగా షాదీఖానా నిర్మాణం పూర్తవుతుందని ఆశ పడినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. నిర్మాణ పనులు నిలిచిపోయి సంవత్సన్నర కాలం గడిచినప్పటికీ నేటికీ ఎలాంటి పనులు ప్రారంభం కాలేదు.



ఎన్నో ఏళ్లుగా షాదీఖానా నిర్మాణం కోసం మెట్ పల్లి పట్టణ ముస్లిం మైనార్టీ ప్రజలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఎంతోమంది పేద ప్రజలు తమ ఇళ్లలో జరిగే ఇప్పటికైనా ప్రభుత్వం అధికార పార్టీ నేతలు చొరవ చూపి సాధికార నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ముస్లిం మైనార్టీ ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణలో యువత సాధికారతపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి

## లోక్‌సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్య న్యూస్ ) :



తెలంగాణ రాష్ట్రంలో యువత సాధికారతకు కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలపై లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వ్యవస్థాపకత లక్ష్యంగా తీసుకొచ్చిన పథకాల వివరాలను తెలియ జేయాలని కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక , ఉపాధి మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ మేరకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ యువ సశక్తికరణ్ కార్యక్రమ్ , నేషనల్ సర్వీస్ స్కీమ్ మరియు భారత్ వంటి కార్యక్రమాలు తెలంగాణలో అమలవుతున్నాయని వివరించారు. మై భారత్ 2025-26 వార్షిక ప్రణాళికలో భాగంగా వరంగల్ సహా రాష్ట్రంలోని జిల్లాల్లో "ఏక్ పెడ్ మా కే నామ్", "స్కిల్స్ ఫర్ సక్సెస్", "జిల్లా స్థాయి క్రీడా పోటీలు", "విక్షిత్ భారత్ %-% యువ ఉత్సవ్" లాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇక తాజాగా ప్రకటించిన రూ2 లక్షల కోట్ల ప్రధానమంత్రి ప్యాకేజీ ద్వారా ఐదేళ్లలో 4.1 కోట్ల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఖేలో ఇండియా", "ఫిట్ ఇండియా", "పిఎమ్ఈజీపీ", "స్కిల్ ఇండియా మిషన్" వంటి జాతీయ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో మరింత వేగవంతం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ కలిగిన యువత ఉన్నారని తెలిపారు. వారికి సరైన అవకాశాలు కల్పిస్తే, వారు జాతీయ అభివృద్ధికి దోహదపడతారని తెలియజేశారు. రాష్ట్ర యువతకు ప్రాముఖ్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

# శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని 108 పార్థివ లింగాలకు 108 దంపతుల చే మహా రుద్రాభిషేకం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం హనుమాన్ నగర్ కాలనీ హనుమాన్ మందిరం శ్రీశ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజారి శివ కోటి స్వామి మాట్లాడుతూ తేది 28.7.2015 సోమవారం నాడు శ్రావణమాసం





పురస్కరించుకొని మొట్టమొదటిసారిగా సదాశివపేట పట్టణంలో 108 పార్థివ లింగాలకు మహా రుద్రాభిషేకం నిర్వహించడం ఇదే మొదటిసారి అని భక్తులు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు పురాతనమైనటువంటి దేవాలయం దినదిన అభివృద్ధిలో భాగంగా స్వామివారికి108 పార్థివ లింగాలకు 108 దంపతుల చే సామూహిక ప్రత్యేక మహా రుద్రాభిషేకం బిల్వార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు శివనామస్మరణలతో జైశ్రీరామ్ నినాదానాలతో అంగరంగ వైభవంగా భక్తులు పూజ కార్యక్రమాలలో సంతోషంగా నిమగ్నమైపోయారు అనంతరం తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం స్వీకరించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్

నారాయణఖేడ్ జూలై 28( సాక్ష్యం న్యూస్ ):

నారాయణఖేడ్ డివిజన్‌కు నూతన సబ్ కలెక్టర్‌గా నియమితులైన ఐ.ఏ.ఎస్. ఎన్. ఉమాహారతి ని వారి కార్యాలయంలో ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలిపారు.

ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, నారాయణఖేడ్ డివిజన్‌లో మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో ఎంఐఎం నాయకులు అబ్దుల్ జబ్బార్, చంద్ పాషా, షేక్ అంజెడ్, ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలి

## నర్సంపేటలో ఏబీవీపీ ధర్నా

నర్సంపేట జులై28 (సాక్ష్యం న్యూస్ ) : పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్ షిప్




బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ డిమాండ్ చేశారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సంపేటలో పట్టణంలోనీ అమరవీరుల స్థూపం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ అరెపల్లీ సుజిత్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు గత మూడేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు రాక ఎంతో మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో 8300 కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బాకీ ఉందని ,గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా విద్యా వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుంది అని మండి పడ్డారు. ప్రైవేటు కళాశాలలతో పాటు ప్రభుత్వ కళాశాలలో కూడా విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ వ్యాపారంగా కొన్ని కళాశాలలు మారుతున్నాయనీ అన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది అని,ఎన్నికలలో మాత్రమే విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ గద్దెనెక్కినంక విద్యార్థులను పట్టించుకోకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ లను విడుదల చేయాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ బానోత్ శ్రావణ్ కుమార్, సంతోష్, సిద్దు,గణేష్, యాకూబ్, శ్రీ కుమార్ ,గణేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ దాడులకు పూనుకోవడం ప్రపంచం శాంతి కి భంగం

ఖమ్మం జులై28 (సాక్ష్యం న్యూస్ ) : గాజాలో ఇజ్రాయిల్ దాడులకు పూనుకోవడం ప్రపంచం శాంతి కి భంగం కలిగించడమే అని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వి వెంకటేష్, ఇటికల రామకృష్ణ, ప్రవీణ్, మస్తాన్ లు విమర్శించారు. ఆగస్టు నెలలో పాలిస్తాన కు మద్దత్తు గా ప్రత్యామ్నాయ పౌర సమాజం (సీసీఏ )ఆధ్వర్యంలో ఆగస్టు నెల లో నిర్వహించే కార్యక్రమనికి స్థానిక సిపిఐ ఏం ఎల్ మాస్ లైన్ పార్టీ రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన వామపక్ష విద్యార్థి సంఘ ల సమావేశం అధ్యక్షత పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ఏ. ఐ. ఎస్. ఎఫ్ అధ్యక్షులు మాదుపల్లి. లక్ష్మణ్, ఎస్. ఎఫ్. ఐ నాయకులు సుశాంత్, పి .డి .ఎస్ .యూ నాయకులు అజయ్ ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పి .డి .ఎస్ .యూ -ఏ.ఐ.ఎస్.ఎఫ్ - ఎస్.ఎఫ్.ఐ -పి.డి.ఎస్.యూ వామపక్ష విద్యార్థి సంఘం లు పూర్తి సంఘిభావం ప్రకటించారు. ఈ సందర్భంగా




వామపక్ష విద్యార్థి సంఘాల ప్రధాన కార్యదర్శులు పి. డి ఎస్. యూ జిల్లా వి వెంకటేష్, ఏ. ఐ. ఎస్. ఎఫ్ ప్రధాన కఇటికల రామకృష్ణ, ఎస్. ఎఫ్. ఐ ప్రవీణ్, పి. డి. ఎస్. యూ మస్తాన్ లు మాట్లాడుతూ గాజాలో చిన్నారులు, ముసలీ ముతకా భేద భావన లేకుండా రక్తమంతా పీల్చేస్తున్నా ఇజ్రాయిల్ సామ్రాజ్య కాంక్షా దాహం తీరట్లేదని లు వారు విమర్శించారు. గాజాలో మానవతా సేవలు కూడా కల్పించకుండా యుద్ధం చేస్తూ ఇజ్రాయిల్ దాడులకు పూలుకోవడం ప్రపంచ శాంతికి భంగం కలిగించడమేనన్నారు. గాజా ప్రజలు తీవ్ర ఆకలితో అలమటిస్తున్నా ఆహారం, వైద్య సరఫరాలు కూడా నిలిపివేయడం దుర్మార్గం అన్నారు. గత కొన్ని వారాలుగా అంతర్జాతీయంగా వస్తున్న ఒత్తిడితో తాత్కాలికంగా యుదవిరమణ ప్రకటించిన ఇజ్రాయిల్ పూర్తిగా యుద్ధాన్ని నిలిపివేసేందుకు సిద్ధపడి ప్రపంచ శాంతికి భంగం వాటిని లేకుండా ఉండాలన్నారు. భారత ప్రభుత్వం అలినా విధానాన్ని అనుగుణంగా ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం చర్చలు జరపాలన్నారు. బాంబు దాడులు, సరిహద్దులు మూసివేయడంతో గాజా ప్రజల రోజువారీ జీవనం స్తంభించిపోయింది. దీంతో, 20 లక్షలకు పైగా జనాభా ఉన్న గాజా కొన్ని నెలలుగా తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటోంది. శుభ్రమైన నీరు దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పి. డి. ఎస్. యూ జిల్లా నాయకులు శ్రీనివాస్,ఏ. ఐ. ఎస్. ఎఫ్ నాయకులు మధు, నాగుల్ మీరా, శివ ఎస్.ఎఫ్. ఐ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ పట్టణంలో సిపిఐ నియోజకవర్గ మహాసభ విజయవంతం

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బరిలో సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్

నారాయణఖేడ్, జూలై 28( సాక్ష్యం న్యూస్ ):

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సోమవారం సిపిఐ నియోజకవర్గ మహాసభను పార్టీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ బరిలో ఉంటుందని తెలిపారు. నారాయణఖేడ్ పట్టణం స్వాతంత్రం వచ్చినప్పటినుండి



ఎలాంటి అభివృద్ధి లేకుండా వెనుకబడిన ప్రాంతంగా పేరుగాంచిన కావున నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకి ఉ ద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్నికలలో మద్యానికి అమ్ముడుపోకుండా నిజమైన నికార్సైనా అయిన నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ కార్యవర్గ సభ్యులు రుబినాబేగం,దత్తు రెడ్డి కౌన్సిల్ సభ్యులు చిరంజీవి అశోక్ సిపిఐ నాయకులు పు ప్పల అశోక్ లక్ష్మణ్ ప్రేమ్ కుమార్ రాము సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటకు శారదాంబ మాత విగ్రహం బహుకరణ!

## సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో మరో మందిరం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వేద పండితులు శ్రీ భగలాముఖి శక్తిపీఠం ఉపాసకులు శాస్తుల వెంకటేశ్వర శర్మ సొంత నిధులతో దాదాపు 30 లక్షల రూపాయలతో శారదంబ మాత ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. శృంగేరి జగద్గురు ఆశీస్సులతో జగదాంబ ఆలయ నిర్మాణానికి పూనుకోగా పనులు చివరి దశకు చేరుకున్నాయి త్వరలోనే విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలో ప్రతిష్టించేందుకుగాను శారదాంబ మాత పంచలోవ విగ్రహాన్ని



సమకూర్చేందుకు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముందుకు వచ్చారు. దాదాపు 5. లక్షల రూపాయల సొంత నిధులతో ఈ విగ్రహాన్ని నిర్మించడానికి శ్రీ భగలాముఖి శక్తిపీఠం కు తీసుకువచ్చారు శృంగేరి జగద్గురు ముహూర్తం నిర్ణయించి శారదాంబ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు గాను ఏర్పాటు చేస్తున్నట్లు వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, మరియుబగలాముఖి అమ్మవారి శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, శారదాంబ మాత విగ్రహ దాత తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా నిర్మించిన వెయిటింగ్ హాల్ ను డెక్కన్ టోల్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలోని %చీఎ%-65 మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు నుండి సంగారెడ్డి వరకూ డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ రాయితీదారుగా ఉంది. ఇది సేకురా హైవేస్ లిమిటెడ్ యొక్క గ్రూప్ కంపెనీ. ఈ గ్రూప్ తన క్సర్ చొరవల ద్వారా సానుకూల సామాజిక






ప్రభావాన్ని చూపడానికి కట్టుబడి ఉంది. సోమవారం ఉదయం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా నిర్మించిన వెయిటింగ్ హాల్‌ను డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ వినీష్ కుమార్ రీజినల్ హెడ్, ప్రాజెక్ట్ హెడ్ రాజేష్ విచారే, డాక్టర్ సంధ్యా రాణి(మునిపల్లి మెడికల్ ఆఫీసర్), ఓపిడి నూతన గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ హెడ్ వినీష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఓపిడి వెయిటింగ్ హాల్ రోగి సంరక్షణ మరియు మొత్తం ఆసుపత్రి అనుభవాన్ని మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే మరియు గౌరవప్రదమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కొత్తగా ప్రారంభించబడిన వెయిటింగ్ హాల్, ప్రతికూల వాతావరణంలో సంప్రదింపులు మరియు వైద్య సేవల కోసం ఎదురుచూసే వారికి మరింత సౌకర్యవంతమైన, విశాలమైన మరియు రోగులకు అనుకూలమైన వాతావరణాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది, మునిపల్లి మెడికల్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మౌలాలి డివిజన్లో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్కాజ్గిరి జూలై 28 (సాక్ష్యం న్యూస్):
మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మౌలాలి డివిజన్లో ఒక కోటి పదిహేను లక్షల (రూ. 1.15 కోట్లు) రూపాయల తో మారుతి నగర్ లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. మౌలాలి డివిజన్లో రూ. ఒక కోటి పదిహేను లక్షల (రూ. 1.15 కోట్లు) వ్యయంతో మారుతి నగర్ ఎస్ ఎల్ వి బేకరి నుండి భరత్ నగర్ జంక్షన్ వరకు సి . సి.రోడ్ అభివృద్ధి పనులకు స్థానిక కాలనీల వాసులు, నాయకులతో కలిసి ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మారుతీ నగర్ మెయిన్ రోడ్డు నుండి ఆర్టీసీ బస్సు వెళ్లాలన్నా, ఇతర వాహనాలపై వెళ్లాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. ఈ రోడ్డును వేయాలని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే. త్వరలోనే



రోడ్లను పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తేస్తామని తెలిపారు. భారత్ నగర్ శ్రీ మహంకాళి, నల్ల పోచమ్మ దేవాలయం లో బోనాల పండుగ జాతర, రంగము సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో మల్కాజ్గిరి సర్కిల్ జిహెచ్ఎంసి ఏ .ఈ మధురిమ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అమీనుద్దీన్, జే ఏ సి వెంకన్న , మురుగేష్, మేకల రాము యాదవ్, భాగ్యానంద్ సత్యనారాయణ, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, ఆదినారాయణ, మహేష్, నవాబ్, మారుతి ప్రసాద్ , హబీబ్, నర్సింగరావు, స్వామి, హరీష్ రెడ్డి, స్థానిక కాలనీవాసులు మోహన్ రావు, రవీంద్ర బాబు, కిరణ్ కుమార్, వెంకటేశ్వరరావు, అచ్యుత రామయ్య, రమణయ్య, శ్రీనివాస్ విక్రం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నాగేష్, మహేష్, మహిళలు ఉష, అనురాధ రెడ్డి, స్థానిక కాలనీవాసులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విజ్ఞప్తి

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 28
తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు బొజ్జ యాదగిరి. దళిత జన సమితి ఆధ్వర్యంలో, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ



శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని "దళిత రత్న" బొజ్జ యాదగిరి దళిత జన సమితి వ్యవస్థాపకులు, కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమకారులు ఎంతో మంది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అనేక ప్రజా ఉద్యమాలు చేసి, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, సొంత గోడు లేకుండా అద్దె ఇళ్లలో నివసిస్తూ, ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రికి వివరించారు. వారిని గుర్తిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసి, వారి కలను సకారం చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్, రాష్ట్ర కార్యదర్శి భావండ్లపల్లి గంగాధర్, రాష్ట్ర బీసీ సంఘ నాయకులు ఎదునూరి సంపత్, ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మాజిద్, కుమార్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి

వరంగల్ జులై28 ( సాక్ష్యం న్యూస్ ):
నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు లబ్ది



చేకురడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో పలు అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులు , ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నిత్య జీవితానికి అవసరమైన మౌలిక వసతుల సదుపాయాలను కల్పించడమే మా కాంగ్రెస్ పార్టీ మా రేవంతన్న ధ్యేయం అని అన్నారు. గ్రామాలలో ఇబ్బంది పడుతున్న రైతుల కోసం పక్క సిసి రోడ్డుమరియు డ్రైనేజి లు నిర్మిస్తున్నాము.అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజి పడేది లేదు.నేరుగా ప్రజలతో మాట్లాడి ప్రజలను సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేపడుతున్నాం. ఈ గ్రామంలో గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ తట్టెడు మట్టి కూడా పోయలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిసి రోడ్లుఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం గృహలక్ష్మి కింద గ్యాస్ సిలెండర్, కరెంట్ బిల్లులు,ఎకరానికి 500 రూ. చొప్పున రైతులకు బోనస్ మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది.రైతును రాజు చేయడమే మా కాంగ్రెస్ పార్టీ మా రేవంతన్న లక్ష్యం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా గ్రామంలో సర్పంచ్ , ఎం.పి.టి.సి రెండు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అడ్డా టేకులగూడెం గడ్డ మా జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు పంపిణి చేసారు. లబ్దిదారులు ఎవరైనా ఉంటే ఇంకా 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలలో కులగణన సర్వే ప్రక్రియ పకడ్బందిగానిర్వహించమని అన్నారు. స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రెండు బిల్లులకు అసంబ్లి లో ఆమోదం తెల్పడం జరిగిందని అన్నారు. కే.టి.ఆర్ మీ చెల్లె జైలులో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ను బిజెపిలో విలీనం చేస్తానని చెప్పింది నువ్వు కాదా ? బిఆర్ఎస్ పార్టీ 10 ఏండ్ల పాలనలో చేయని అభివృద్ధిని మేము



18 నెలలో చేసాము. అసంపూర్తిగా ఉన్న పూర్తి చేయని పనులను,ప్రాజెక్ట్ లను మా కాంగ్రెస్ ప్రభుత్వం చేసి రైతుకు వెన్నెముకగా నిలిచింది. విద్యార్థులకు కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు ఉనికిచర్లలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు.

## భద్రత లేని పాఠశాలలకు మా పిల్లలను పంపం

### గ్రామస్థుల గట్టి హెచ్చరిక

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట



మండలంనాగులపల్లిలో విద్యార్థుల భద్రతపై గళం ఎత్తిన తల్లిదండ్రులుభవనం రాకపోతే పిల్లలు మా పిల్లలను పంపం పిల్లల ప్రాణాలకు ముప్పాగులపల్లి పాఠశాల భవనం సమస్యపై తల్లిదండ్రుల ఆందోళన నాగులపల్లిలో పాఠశాల శిథిలావస్థపై తల్లిదండ్రుల ఆందోళన కొత్త భవనం నిర్మించకపోతే పిల్లలను పాఠశాలకు పంపేది లేదని గ్రామస్థుల స్పష్టమైన హెచ్చరిక సదాశివపేట మండలంలోని నాగులపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామస్థులు అత్యవసరంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థపై జరిగిన ఈ సమావేశంలో గ్రామ పెద్దలు తల్లిదండ్రులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామ పలువురు నాయకులు గ్రామపెద్దలుమాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును ఈ విధంగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరం. మా పాఠశాల భవనం దశాబ్దాలుగా శిథిలంగా ఉంది. పైకప్పు ఎప్పుడు



పడుతుందో తెలియదు. మేము ఈ సమస్యను సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేశాం కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.అని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామస్థుల నిర్ణయంతో విద్యార్థుల తల్లిదండ్రులు అదే రోజు పాఠశాల నుండి తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు.కేవలం కొత్త భవన నిర్మాణానికి హామీ ఇస్తేనే మేం మళ్లీ మా పిల్లలను పాఠశాలకు పంపుతాం అని తల్లిదండ్రులు స్పష్టం చేశారు. ఇంకా గ్రామస్థులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించుకుని సంతకాల సేకరణను ప్రారంభించారు. త్వరితగతిన స్పందించి భవన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడానికి ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉన్నదని సంఘాల నాయకులు వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక పాఠశాల భవన సమస్య మాత్రమే కాదు. ఇది విద్యపై ప్రభుత్వ నిబద్ధతను పరీక్షించే విషయంలో ఒక నిదర్శనంగా ఉండాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుంది.అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ గ్రామ పెద్దలు శివనంద్ గౌడ్ నర్సింలు చాకలి సురేష్, జగన్ మల్లేశం అంబేద్కర్ యువజన సంఘ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, టేక్మాల్ జుల్తై 28 ( సాక్ష్యం న్యూస్ ):
సోమవారం మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని ఎలకుర్తి శేరిపల్లి, ధన్నారం గ్రామాల్లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అర్హులైన లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.
ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా బిల్లులను లబ్ధిదారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా



సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు . ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రోత్సహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణం పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్రగామి గా నిలపాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.కార్యక్రమం లో ఎంపీవో రియాజుద్దీన్, మండల సిబ్బంది, ఎలకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, ధన్నారం పంచాయతీ కార్యదర్శి, మరియు ధన్నారం మాజీ సర్పంచ్ ఎల్లంపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జూలై 28
(సాక్ష్యం న్యూస్) :
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు తమ అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజలు 283 వినతులను అందజేశారు.

ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా శాఖల జిల్లా



అధికారులు, తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, హాస్టల్స్ తనిఖీ, పర్యవేక్షణ, తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఇటీవలి వరకూ హాస్టల్స్ తనిఖీ చేసినప్పుడు అక్కడ గుర్తించిన అంశాలు, సమస్యలను కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణకు తమకు కేటాయించిన హాస్టల్స్ కు తనిఖీ కి వెళ్ళినప్పుడు బేసిక్ చెక్ లిస్టు ప్రకారం వసతులు ఉన్నాయా లేదా అనేది జిల్లా అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఇప్పటి వరకూ తనిఖీ చేయగా ఆయా హాస్టల్స్ లో ఏయే అంశాలను, సమస్యలను గుర్తించారని వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలువురు తహసీల్దార్లతో కలెక్టర్ మాట్లాడారు. హాస్టల్స్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, తాజా కూరగాయలు వండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి హాస్టల్ నుండి చెత్త తరలింపు జరగాలన్నారు. తప్పనిసరిగా డ్రై డే (శుక్రవారం)కార్యకలాపాలు అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరిచేయాలని అన్నారు. గతేడాది ఇబ్బందులు ఏర్పడిన ప్రాంతాలను సందర్శించాలని సూచించారు. హాస్టల్స్ లో ఫుడ్, వాటర్ సప్లై బాగుందా లేదా అనేది తప్పనిసరిగా అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల పరిధిలోని గ్రామాలలో వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి ని పరిశీలించి ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.
ప్రజావాణి కార్యక్రమంలో వినతులను సమర్పించేందుకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందుకు తగిన ఏర్పాట్లను చేశారు. ప్రజావాణి దరఖాస్తు సమర్పించిన వారికి రిసిప్ట్ ను ఆలస్యం లేకుండా అందించేందుకు అదనపు సిబ్బందిని నియమించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సాఫీగా వినతులను సమర్పించే విధంగా సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు, పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.

## ఇంటర్ కాలేజీలు ఖాళీ అంటూ కథనాలు

**వైకాపా వంటలపై మండిపడ్డ మంత్రి లోకేశ్**

**అబద్దాల రాతలపై చర్యలు తప్పవంటూ ఎక్స్‌లో హెచ్చరిక**

అమరావతి,జులై28(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పని తీరునే లక్ష్యంగా చేసుకొని వైసీపీ ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తోంది. ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది. తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది. దీనిపై సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా మేము తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26 విద్య సంవత్సరంలో దాదాపు 18 శాతం మేర అడ్మిషన్లు పెరిగాయి. డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లు కొనసాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక ÷-థసైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు వైసీపీ మీడియా, నేతలపై లోకేష్ హెచ్చరించారు.

## బంజరు భూముల్లో మొక్కలునరకడం దారుణం

**అటవీ అధికారుల తీరుపై వ్యవసాయకార్మిక సంఘం ఆగ్రహం**

ఏలూరు,జులై28(సాక్ష్యం): కామవరపుకోట మండలం కామవరపుకోట కొండగూడెం వన సంరక్షణ సమితి ని పునరుద్ధరించాలని,కొండగూడెం అడవి బంజరులో పేదలు పెంచిన మొక్కలను ఫారెస్ట్ గార్డు నరకడాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో నాయకులు జిల్లా అటవీ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం కామవరపుకోట మండల నాయకులు గుమ్మడి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కామవరపుకోట పేద ప్రజలు గత 20 సంవత్సరాలుగా కొండ గూడెం అడవి బంజరులో వన సంరక్షణ సమితి ద్వారా మొక్కలుశ నాటారని జిల్లా అటవీశాఖ అధికారికి వారు వివరించారు. అల్లం చర్ల రాజుపాలెం బీట్, కంఫర్ట్ 225 లో అటవీ బంజరును కామవరపుకోట కు చెందిన వివిధ కులాల పేద ప్రజలు తుప్పల నరికి మొక్కలు నాటి పెంచుతున్నారని వారు తెలిపారు. ఫారెస్ట్ గార్డ్ ఎక్కడ వి.ఎస్ ఎస్ లేదని, పేద ప్రజలు పెంచిన మొక్కలను నిర్దాక్షిణ్యంగా నరుకుతున్నారని వారు డిఎఫ్ఓకు తెలిపారు. తక్షణమే పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు తీసుకోవాలని, ఫారెస్ట్ శాఖ రికార్డులలో కొండ గూడెం వి ఎస్ ఎస్ ఉంటే దానిని పునరుద్ధరించాలని, రికార్డులలో వి ఎస్ ఎస్ లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ను ఏర్పాటు- చేయాలని డిఎఫ్ఓకు వారు విజ్ఞప్తి చేశారు. డీఎఫ్ఓ సతీష్ స్పందిస్తూ ప్రస్తుతం పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు చేపడతామని, వీఎస్ఎస్ ఉంటే దాన్ని సక్రమంగా పనిచేసేలాగా చేస్తామని, వి ఎస్ ఎస్ రికార్డులలో లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ఏర్పాటుకు ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారిని కలిసిన వారిలో నాయకులతోపాటు- బందెల ఏసు పాదం, నల్లపోతుల వెంకటేశ్వరరావు, పరసా శ్రీను, బి అబ్రహం, సిహెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీల పరిష్కారంలో నిర్థిష్టమైన స్పష్టత ఉండాలి...

**పారదర్శకంగా జవాబు దారితనంతో అర్జీలను పరిష్కరించాలి..**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**

విజయవాడ,జులై28(సాక్ష్యం): ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమం ద్వారా అందే ఆర్జీలను పారదర్శకంగా, జవాబు దారితనంతో నిర్థిష్టమైన స్పష్టతతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్జీదారుల నుండి స్వీకరించిన సమస్యలకు సంబంధించి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారమవుతుందనే ఆశతో గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయిస్తారన్నారు. ఆర్జీదారుడు పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఆర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ధేశించిన సమయంలో పరిష్కరించాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన ఉపేక్షించబోనని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి ఆర్జీని అధికారులు వ్యక్తిగత సమస్యగా భావించి పరిష్కార మార్గం చూపాలన్నారు. పిజిఆర్ఎస్‌లో నమోదు అయ్యే ఆర్జీల పరిష్కారం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు సమస్యలను పరిశీలించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 60, విద్య 34, పోలీస్ శాఖకు 17, ఎంఏయుడి 12, అటవీ 10, పంచాయతీరాజ్ 9, సర్వే 8, పౌరసరఫరాలు 7, హెల్త్ 6, బిసి కార్పొరేషన్ 3, ఉపాధి కల్పన 3, మార్కెటింగ్ 3, ఏపిసిపిడిసిఎల్ 2, డిఆర్‌డిఏ 2, మత్స్య 2, ఇంటర్మీడియేట్ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, వ్యవసాయం, ఏపిఎస్ఆర్‌టిసి, ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్, విభిన్న ప్రతిభావంతులు, డ్వామా, జలవనరులు, ఎల్‌డిఎం, ఆర్‌డబ్ల్యుఎస్, సోషల్ వెల్ఫేర్, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం కు సంబంధించిన ఒక్కో అర్జీతో కలిపి మొత్తం 192 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు.
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వి నాంచారరావు, ఎసిపి కె. వెంకటేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేస్తున్నాం

**బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు**

అమరావతి,జులై28(సాక్ష్యం): బీసీ హాస్టళ్లలో విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు- వారి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో మూడ్రోజుల పాటు- బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నట్లు- సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటికే బీసీ హాస్టళ్లలో అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు ముగించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ఆదేశించామన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఈ వేడుకలు నిర్వహించాలని ఆదేశించినట్లు- తెలిపారు. అన్ని తరగతుల విద్యార్థులతో పాటు- వారి తల్లిదండ్రులు, విద్యా కమిటీ-ల సభ్యులు, ప్రజాప్రతినిధులు ఈ ఫ్రెషర్స్ డే వేడుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారితో పాటు- జిల్లా కలెక్టర్లు, జేసీలు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎమ్డీవోలు...ఇలా అన్ని స్థాయి అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొనబోతున్నారన్నారు. కొత్త ప్రాంతం, కొత్త మనుషుల కావడం వల్ల సహజంగానే విద్యార్థులు బిడియం, భయానికి లోనవుతారన్నారు. ఫ్రెషర్స్ డే నిర్వహణ వల్ల విద్యార్థుల మధ్య సుహృద్భావ, స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటు-ందన్నారు. కొత్త స్నేహితులతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేసి, నూతనోత్సాహం కలిగించడమే ఫ్రెషర్స్ డే లక్ష్యమని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు

**సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం**

**గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులల్లో సహకరించండి**

**సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు చర్చలు**

**సింగపూర్‌లో హౌజింగ్ నిర్మాణాల పరిశీలన**

**బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం**

అమరావతి,జూలై28(సాక్ష్యం): గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ - టె-క్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు- పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు



హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు. సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ- ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు- సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్టు- చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ - ఏపీ ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు-.. ఉన్న గ్యాప్ ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగపూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికారులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు- తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు-.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదాయాల నిర్మాణం ఖర్చు ఏ మేరకు ఉందనే అంశం పైనా చంద్రబాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు- ధరల్లో ఉండేలా చూడడంతో పాటు-.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు తీర్చిదిద్దిన తీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. సింగపూర్ ప్రభుత్వం చేపట్టిన ఈ హౌసింగ్ ప్రాజెక్టు అన్ని వసతులతో పర్యావరణ హితంగా అద్భుతంగా నిర్మించారని చంద్రబాబు కితాబిచ్చారు. స్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్క్‌గా సింగపూర్ అర్బన్ రీడెవల్పమెంట్ అథారిటీ- మార్చడం ఆకట్టు-కుందని చంద్రబాబు అన్నారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు సందర్శన అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీడెవలప్మెంట్ అథారిటీ-, సింగపూర్ కార్పోరేషన్ ఎంటర్ ప్రైజ్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో చేపట్టనున్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై ఈ భేటీ-లో చర్చించారు. ఏపీలో, అమరావతిలో చేపట్టబోయే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు



అధికారులను ముఖ్యమంత్రి కోరారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలు, ఆలోచనలు, ప్రణాళికలను వారితో పంచుకున్నారు. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు.

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి

**సింగపూర్‌తో మాది మూడు దశాబ్దాల అనుబంధం**

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో రాష్ట్రం**

**నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు**

**ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి,జులై28(సాక్ష్యం): ఏపీలో పెట్టబడులు పెట్టండని ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్‌లు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా సీఎంచంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ బృందం రెండు రోజులుగా సింగపూర్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో అనేక కార్యక్రమాల్లో వీరిరువురూ పాల్గొన్నారు. సింగపూర్‌లోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. సింగపూర్ తో ఏపీకి మూడు దశాబ్దాల అనుబంధం ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు. సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బృందం.. ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, సింగపూర్ ప్రభుత్వంతో 3 దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని చంద్రబాబు తెలిపారు. అమరావతి రూపకల్పన కోసం 2014లో సింగపూర్‌లో పర్యటించానని ఈ సందర్భంగా చంద్రబాబు ఫోరమ్ కు గుర్తు చేశారు. విశాఖలో నిర్వహించబోతున్న పెట్టుబడుల సదస్సుకు సన్నాహక సమావేశంగా సింగపూర్ లో ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నవంబరులో



విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్,ఆటోమొబైల్ ఇంకా అనేక రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై సీఎం ప్రజెంటేషన్ సింగపూర్ ప్రభుత్వంతో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎలాంటి ఉత్తమ విధానాలైనా సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు.స్వాతంత్ర్యం తర్వాత మన నాయకులు మిళిత, సోషలిస్టు ఆర్థిక విధానాలు అవలంబించారు. 1947లోనే ఆర్థిక విధానాల్లో పోటీపడి ఉంటే భారత్ ఇప్పుడు ఎలా ఉండేదో ఆలోచించండి. ఎట్టకేలకు 1991లో ఆర్థిక సంస్కరణల బాట పట్టింది. భారత్ సంస్కరణలు చేపట్టిన 13 ఏళ్లకు చైనా అదే విధానం అవలంబించింది. 2014లో ఏపీ రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం ఇక్కడికి వచ్చా. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకే మళ్లీ వచ్చాను. సింగపూర్‌లో అవినీతి అనేది ఉ ఒడదని విన్నాను. నేను తొలిసారి సీఎం అయినప్పుడు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో సింగపూర్ టౌన్‌షిప్ ఏర్పాటు- చేయాలని కోరా. ఇప్పుడు ఏపీలో సింగపూర్ మాదిరిగా నగరాన్ని నిర్మించాలని సంకల్పించా. ఉచితంగా రాజధాని మాస్టర్‌ప్లాన్ ఇచ్చేందుకు సింగపూర్ ముందుకు వచ్చింది. అభివృద్ధిలో భారత్ వేగంగా ముందుకు సాగుతోంది. అదే బాటలో ఏపీ కూడా పయనించాల్సి ఉంది. పెట్టు-బడులకు ఇక్కడి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి. మేం సులభతర వాణిజ్య విధానాలను ప్రోత్సహిస్తున్నాం. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టాం. నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా సదస్సు నిర్వహించనున్నాయి. దీనికి సింగపూర్ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

## ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

**ఎరువుల దుకాణాలను ఆకస్మికి తనిఖీ చేసిన కలెక్టర్**

విజయవాడ,జులై28(సాక్ష్యం): జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నవేళ సమృద్ధిగా ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని.. ప్రస్తుతం 9,976 మెట్రిక్ టన్నుల యూరియా, 2,457 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,157 మెట్రిక్ టన్నుల ఎంఓపీ, 14,197 మెట్రిక్ టన్నుల ఎన్‌పీకే ఇలా మొత్తం దాదాపు 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువులు, పురుగుమందులకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, అన్నదాతలను గందరగోళానికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, దుకాణాల లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో శ్రీ కనకదుర్గ ఎరువులు, పురుగుమందుల దుకాణం, గోదాముతో పాటు- మన గ్రోమోర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు- ఫిజికల్ స్టాటస్‌ను ఆన్‌లైన్ రికార్డులతో సరిపోల్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాపై అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయిలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. కృత్రిమ కొరతను సృష్టించడం, ఎరువులను అధిక ధరలకు అమ్మడం, అడిగిన ఎరువును కాకుండా వేరే ఎరువును ఇవ్వడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని, ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఎరువులు, పురుగు మందులపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని తెలిపారు.
రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (జెడ్‌బీఎన్ఎఫ్) వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు- అధిక రాబడులు, ఆదాయాలు వస్తాయన్నారు.
ఇష్టమొచ్చినట్లు- రసాయన ఎరువులు ఉపయోగిస్తే భూ సారం క్షీణిస్తుందని, పర్యావరణానికీ ముప్పు ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో రసాయన ఎరువుల వినియోగాన్ని 15-20 శాతం వరకు తగ్గించేందుకు, పీఎం ప్రణమ్ పథక లక్ష్యాలను చేరుకునేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. నానో యూరియా వల్ల ఎరువు సామర్థ్యంతో పాటు- సగానికి సగం ఆదా జరుగు తుందని, అందుకే ఈ నానో యూరియా వినియోగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. జిల్లాలో అగ్రి -టె-క్‌ను, అధికా ఆదాయాలు వచ్చే ఉద్యాన పంటలను కూడా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, అగ్రి ఏడీ శ్రీనివాస్, ఏవో విజయ్ కుమార్, తహసీల్దార్ నరసింహారావు తదితరులు ఉన్నారు.


## పెట్టుబడులు రాకుండా అడ్డుకునే కుట్రలు

**ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అధోగతి చేసి జగన్**

**విపక్షంగా అభివృద్ధిని అడ్డుకుంటున్నసైకోలు**

**వైకాపా నేతల తీరుపై మండిపడ్డ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా**

అమరావతి,జూలై28(సాక్ష్యం): ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోందని.. పిల్ల సైకోల విష ప్రచారం శ్రుతి మించుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. ప్రముఖ కంపెనీలు గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే.. వాటిపైనా దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు నాశనం చేసిన జగన్.. నేడూ అదే ధోరణిని అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్, సిలికాన్ స్కామ్, శాండ్ స్కామ్, ల్యాండ్ స్కాములు బయట పడటంతో వైకాపా నేతలు రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పూర్తిగా అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకాపా నేతలు తమ కుంభకోణాల బాగోతాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఈసందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పల్లా శ్రీనివాసరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పిల్ల వైసీపీ సైకోల విష ప్రచారం స్మృతి మించుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి వచ్చే



పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. దెయ్యాల్లా మంచిని జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని దుయ్యబట్టారు. నీచ రాకీయాలు, అబద్ధాలతో వైషమ్యాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి రాక్షస మూకల, సైకో దెయ్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలని హెచ్చరించారు. అప్పుడే ప్రజలకు మనశ్శాంతి.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వికసిస్తుందని ఉద్ఘాటించారు. ఏపీలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టు-బడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు పల్లా శ్రీనివాసరావు. గత ఐదేళ్లు గుడ్డులా పొదుగులో దాక్కున నేతలు అసలు అభివృద్ధి అంటే ఏంటో తెలియని నేతలు కూడా నేడు రాష్ట్ర అభివృద్ధిపై చీకటి రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాకుండా... ఇవాళ ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, పిచ్చి పిచ్చి వాగుడు వాగుతున్నారని ధ్వజమెత్తారు. నాటి వైసీపీ పాలనలో 'ఇప్పుడే పెట్ట గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది' అంటూ ఒక కోడిగుడ్డు నేత కామెంట్ చేసింది ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయడం మరిచి.. నేడు పగిలిన గుడ్డు నుంచి వచ్చిన కోడి పిల్లలా మతిలేకుండా నోరు తెరుస్తున్నారని పల్లా శ్రీనివాసరావు విమర్శించారు.

## మస్కు నందినికి నీట్ కోచింగ్‌కు
# సహాయం అందించిన ఎమ్మెల్యే వేముల





**చిట్యాల జులై 28(సాక్ష్యం)** చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన మస్కు నందిని చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి పెద్దమ్మ, మేనమామ సహకారంతో చదువుకుంటూ ఇంటర్ బైపీసీలో 989 మార్కులు సాధించింది. ఎంబీబీఎస్ సాధించడం కోసం నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోవాలనుకుంది. ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇంటికే పరిమితమైంది. చిన్నకాపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆవుల సుందర్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థిని నీట్ కోచింగ్‌కు కావలసిన మొత్తం రూ.1.85 లక్షల ఫీజును భరిస్తామని ప్రకటించారు. దీంతో సోమవారం నందినిని హైదరాబాద్‌లోని అపోలో మెడికల్ అకాడమీలో చేర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎమ్మెల్యేకు కృతజ్ఞత తెలియజేసింది.

## ధర్మరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడుగా కొనుకటి రాజు



**ఖానాపురం జులై28 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలోనిధర్మరావుపేట కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, ఖానాపురం మండల అధ్యక్షుడు నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లె శ్రీనివాస్ యాదవ్ ల అద్వర్యంలో జరిగింది.గౌరవ అధ్యక్షులుగా తేజావత్ బిచ్చ నాయక్, తండ గుట్టయ్య ,ధర్మరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులుగా రెండవ సారి కొనుకటి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అర్కాల నరసింహస్వామి, తండ రమేష్, ప్రధాన కార్యదర్శిగా లె%శీ%కలపెల్లి రవి, సహాయ కార్యదర్శిగా మాట్రాజు సోమయ్య,కోశాధికారిగా తండ వెంకన్న, సోషల్ మీడియా ఇంఛార్జ్ ముంజాల సంజీవ గౌడ్, చేపూరి శరత్ లు కార్యవర్గ సభ్యులుగా 10మందిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటి బాధ్యులు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మండల నాయకులకు కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి ,గ్రామ అభివృద్ధికి పాటుపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ నాయకులు ,గ్రామ ముఖ్య ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉమా హారతి



**నారాయణఖేడ్: జులై 28 (సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నూతన సబ్ కలెక్టర్ గా ఉమా హారతి బాధ్యతలు స్వీకరించారు, ఇదివరకు పనిచేసిన ఆర్డీవో అశోక్ చక్రవర్తి నుంచి బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని అధికారులు ఆర్డీవో అశోక చక్రవర్తి సబ్ కలెక్టర్ కు పరిచయం చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలి – ప్రతి శుక్రవారం ఫ్రైడే- డ్రై డే పక్కాగా నిర్వహించాలి**



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 28 జూలై** ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పురోగతి సాధించాలి. టేక్మాల్ మండలం ఎలకుర్తి ,ధనురా గ్రామాల విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు, గ్రామంలో ఫ్రైడే – డ్రై డే కార్యక్రమం నిర్వహణ తనిఖీ ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగాటేక్మాల్ మండలం ఎలకుర్తి ,ధనురా గ్రామలలో పర్యటిస్తూ గ్రామ పరిసరాలను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గత సంవత్సరం డెంగీ, మలేరియా కేసులు ఎక్కడ ఎక్కువ నమోదయ్యాయో ఆ ఏరియాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉ ండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలన్నీ నిర్మూలనకు ఫాకింగ్ చేపట్టాలన్నారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశు భ్రతపై దృష్టి సారించాలన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని క్షేత్రస్థాయిలో త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని బిల్లుల ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హలో బీసీ విద్యార్థి ఛలో ఢిల్లీ ఫోస్టర్ ఆవిష్కరణ



**సికింద్రాబాద్, సాక్ష్యం జులై 28...** ఉస్మానియా యూనివర్సిటీ సోమవారం హలో బీసీ విద్యార్థి చలో ఢిల్లీ పోస్టర్ను ఆవిష్కరించారు. యూనివర్సిటీలో త్వరలో జరగబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉ ద్యోగ,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లను ఆమోదిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకాభిప్రాయంతో రాష్ట్రపతికి పంపించిన తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయ సభల ఆమోదంతో కోర్టు వివాదాలకు అవకాశం లేకుండా,న్యాయ సమీక్షకు దూరంగా ఉండేందుకు 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఆగస్టు ఒకటో తారీఖున ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమం పోస్టల్ ఆవిష్కరణ ఆర్ట్స్ కళాశాల వేదికగా బీసీ విద్యార్థులు బహుజన విద్యార్థి సంఘాలు మరియు బీసీ ప్రొఫెసర్లు సమక్షంలో పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఇంటెలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, ప్రొ. శ్రీనివాస్, ప్రొ. చల్లమల వెంకటేష్, ప్రొ. రామ్ షెఫర్డ్ లు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోధించి, 9 వ షెడ్యూల్ లో పెట్టాలని, ముస్లిం లను తీసివేయాలి అనే బీజేపీ ప్రభుత్వం వైఖరి తప్పు పడుతూ 1971 లో అనంత రామన్ కమిషన్ ఆధ్వర్యంలో 6 ముస్లిం ఉప కులాలను చేర్చిన విషయం మర్చిపోయారా అని వారు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఈ సమావేశాలలో బిల్లును 9 షెడ్యూల్ లో పెట్టాలి అని ప్రదానం గా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే తెలంగాణ లో బీసీ ల ద్రోహ%శీ% చేసినవారు అవుతారు అని వారు తెలిపారు.రాజ్యాంగం ప్రకీయ త్వరగా పూర్తి చేయాలనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐఓబిసి అధ్యక్షులు వేణు అవారి, టిఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు బారీ అశోక్, తెలంగాణ బీసీ విద్యార్థి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లింగం యాదవ్,విజేఎస్ ఓయూ అధ్యక్షులు రమేష్ యాదవ్, బీసీ ఎస్ఎఫ్ నాయకులు గణేష్, సురేష్, అభిరామ్,శంకర్, కార్తీక్, సత్యం, శశి,నవీన్, సాదిక్,రఘు ,దినేష్, అభిలాష్ ,కొమరవెల్లి ,శరత్, అన్సార్ ,వినోద్, సాయి, వెంకటేష్, శ్రీనివాస్,గణేష్, మనోజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి
# స్వాగతం పలికిన ఎమ్మెల్యే వేముల

**– మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన దుబ్బాక అమరేందర్ రెడ్డి (ఎన్నారై)**



**చిట్యాల జులై 28(సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మార్గమధ్యలో నకిరేకల్ పట్టణంలో బైపాస్ వద్ద నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో మంత్రి నీ శాలువా తో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసినా దుబ్బాక అమరేందర్ రెడ్డి (ఎన్నారై) ఆయన వెంట చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి కల్లుగీత కార్మికుని గాయాలు



**చిట్యాల జూలై 28(సాక్ష్యం)** చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు అనంతుల మల్లేష్ గౌడ్ బుధవారం నాడు తాటిచెట్టు ఎక్కి కళ్ళు తీయుచుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో ఆయన వెముక విరిగి కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు భవిష్యత్తులో వికలాంగులుగా అయ్యే అవకాశాలున్నాయి కాబట్టి వృత్తినే నమ్ముకున్న అతని కుటుంబమును వీధిలో పడకుండా ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేసి కాపాడాలని గుండ్రంపల్లి కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు బొడిగ అంజయ్య గౌడ్ కోరారు. ప్రభుత్వం కళ్ళు గీత కార్మికుల పట్ల తగిన శ్రద్ధ చూపెట్టకపోవడం సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని వృత్తి ప్రమాదాలను నివారించడం కోసం సేఫ్టీ మోకులను ఇవ్వాలని అన్నారు.

## విద్యా శిక్షణా స్థాయి కార్యక్రమానికి ఎంపికైన శ్రీనివాస్



**మల్కాజిగిరి జూలై 28 (సాక్ష్యం న్యూస్)** నూతన విద్యా విధానం కార్యక్రమంలో భాగంగా బోధన అభ్యాసన ప్రక్రియలను ఆసక్తిగా మార్చేందుకు వృత్తి విద్యను బలోపేతం చేసేందుకు మధ్యప్రదేశ్ లో ని భోపాల్ లో ఆగష్టు 4 నుంచి 8 వరకు జరుగుతున్న విద్యా శిక్షణా స్థాయి కార్యక్రమానికి బెస్ట్ టీచింగ్ ఉపాధ్యాయునిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి శ్రీనివాస్ ఎంపికయ్యారు. మల్కాజిగిరి జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో వృత్తి విద్య ఉపాధ్యాయునిగా శ్రీనివాస్ పని చేస్తున్నారు. సందర్భంగా పలువురు ఉ పాధ్యాయులు, సన్నిహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆవుల రాజిరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక సహకారంతో శివంపేట్ మండలంలోని శభాష్‌పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.గుండె నాగమ్మ కు 60,000మరికంటి మల్లమ్మ కు 47,500ఈ చెక్కులను శివంపేట్ మండల చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన షేక్ జాన్ మియా భార్య ఇటీవల మరణించిన సందర్భంలో, వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు చింతల వెంకట్రామిరెడ్డి తన సొంత నిధుల నుండి 5,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు, నాయకులు యాదగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో
# జాతీయ సదస్సులో పాల్గొన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 28,** ఉప్పల్ లో ని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల (ఎల్ ఎఫ్ డి సి) ఫిజికల్ సైన్స్ విభాగం నిర్వహించిన జాతీయ సదస్సు "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ" ను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఘనంగా ప్రారంభించారు.ఈ విశిష్ట ఘట్టాన్ని పురస్కరించుకొని కళాశాల డైరెక్టర్ బ్రదర్ జాన్ కలరక్కల్ హృదయపూర్వక స్వాగత వ్యాఖ్యలతో సభను ప్రారంభించారు.ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు, విద్యార్థులకు ఈ సదస్సు ప్రాముఖ్యతను వివరించడంతో పాటు దాని ముఖ్యాంశాలను, లక్ష్యాలను వివరించారు.ఈ సందర్భంగా గవర్నర్ విశిష్ట జీవిత ప్రయాణాన్ని ప్రతిబింబించే వీడియోను ప్రదర్శించారు. అనంతరం గవర్నర్ ఈ అంతర్జాతీయ సదస్సును అధికారికంగా ప్రారంభిస్తూ, సదస్సు ను ఆవిష్కరించారు.తన ప్రారంభ భాషణలో గవర్నర్ శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి అవసరంపై దృష్టి సారించారు. "తెలంగాణ రాష్ట్రం శాస్త్ర సాంకేతిక రంగాలలో వేగంగా ముందుకు సాగుతోంది" అని హర్షాతిరేకంగా పేర్కొన్నారు. భవిష్యత్తును నిర్మించడంలో విజ్ఞానం, ఆవిష్కరణల ప్రాధాన్యతను హైలైట్ చేస్తూ, అకడమిషియన్లు, పరిశోధకులు కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఉ ద్బోధించారు.ఈ సందర్భంలో గవర్నర్ మహాత్మా గాంధీ "శాస్త్రం మానవత్వంతో కలిసినపుడే సమాజానికి అసలైన మేలును కలిగిస్తుంది" అనే సందేశాన్ని ప్రస్తావించారు. అదేవిధంగా, డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాం శాస్త్ర విజ్ఞానంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని గుర్తుచేశారు. అబ్దుల్ కలాం ఎప్పటికీ శాస్త్రాన్ని మానవత్వానికి ఒక గొప్ప వరంగా భావించేవారన్నారు. ఆయన ప్రకారం శాస్త్రం అనేది మానవాళికి అభివృద్ధి సాధించడానికి ఒక శక్తివంతమైన సాధనం. శాస్త్ర విజ్ఞానాన్ని మానవ హితానికి వినియోగించాలే గానీ దుర్వినియోగం చేయరాదని హెచ్చరించారు. అనంతరం గవర్నర్ ను కళాశాల వారు సత్కరించారు. ఇది ఈ అంతర్జాతీయ సదస్సుకు ఎంతో విశిష్టతను కలిగించింది.అనంతరం లిటిల్ ఫ్లవర్ కళాశాల కరస్పాండెంట్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ కార్యక్రమాన్ని ముగించారు. భారత జాతీయ గీతాన్ని గౌరవంగా ఆలపిస్తూ ఈ చారిత్రక వేడుకకు ఘన ముగింపు పలికారు.

## వనిపాకలలో డెంగ్యూ కేసు నమోదు





**చిట్యాల జూలై 28బీ( సాక్ష్యం)** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో 2025 సం.నికి మొట్టమొదటి డెంగ్యూ కేసు గుర్తించడం జరిగింది.వెంటనే వైద్యాధికారి నర్సింగరావు ఆధ్వర్యంలో రాపిడ్ రెస్పాన్స్ టీం డెంగ్యూ వ్యాధిగ్రస్తునీ ఇంటిని సందర్శించి నివారణ చర్యలు చేపట్టడం జరిగింది ఇంటిలో పెరిత్రం స్ప్రే చేయడం అలాగే నిల్వ ఉన్న నీటిలో తేమోపాస్ మిశ్రమ ద్రావణం పిచికారి చేయించారు. చుట్టుపక్కల 50 గృహముల వరకు సర్వే లార్వా రిసోర్సెస్ సర్వే చేయించడం జరిగింది. అనంతరము ఆరోగ్య విద్య అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు స్వప్న,పుష్ప,ఆశా కార్యకర్తలు, గ్రామ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక సతీష్ రెడ్డికి ఘన నివాళులు



**చిట్యాల జులై 28బీ(సాక్ష్యం)** చిట్యాల మండలం నేరడ గ్రామంలో దుబ్బాక సతీష్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కూతురు ఇషిత రెడ్డి తో కలిసి దుబ్బాక అమరేందర్ రెడ్డి(ఎన్నారై),దుబ్బాక రజనీకాంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది.అనంతరం ఆయన గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకుని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,చిట్యాల పట్టణ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్యా, ఏర్పుల పరమేష్,బొబ్బలి రాంరెడ్డి,మిర్యాల వెంకన్న,కారోబార్ ముషం శ్రీనివాస్,వడ్డగానీ మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డైరీలు అందజేత



**చిట్యాల జులై 28(సాక్ష్యం)** చిట్యాల మండలం సుంకేనపల్లి గ్రామానికి చెందిన యాకారి సంధ్య నరేందర్ ల కుమార్తె జన్మదిన సందర్భంగా సుంకేనపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డైరీలను అందజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం శాంతకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు డైరీలు అందజేయడం అభినందనీయమని పాఠశాల విద్యార్థుల అభ్యున్నతి కోసం ఇలాగే సహకారాలు అందించడానికి దాతలు ముందుకు రావాలని, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అహల్య, రాధిక, అంగన్వాడి టీచర్లు భాగ్య,రజిత తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ సబ్ కలెక్టర్‌ను
# కలిసిన టివైజెఎఫ్ బృందం



**నారాయణఖేడ్ జూలై 28 (సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నూతన సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ , ఎన్.ఉమా హారతి ని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టీ వై జె ఎఫ్) యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తెలంగాణ స్టేట్ సెక్రటరీ షేక్ ఫయాజ్, ఖేడ్ అధ్యక్షుడు ఇబ్రహీం ఖాన్, ఉప అధ్యక్షుడు షహభాజ్, ఖేడ్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, ఖేడ్ డివిజన్ సెక్రటరీ హబీబ్ అబ్దుల్లా. తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక




**జనగామ, జూలై 28(అడుగు న్యూస్):** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా మూడవ మహాసభను పాలకుర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించగా, జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పాలకుర్తి మాజీ ఉప సర్పంచ్ తరాల చంద్రబాబును జిల్లా అధ్యక్షుడిగా, స్టేషన్ ఘనపూర్ మండలం, ఇప్పగూడెం కు చెందిన మునిగెల రమేష్ ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా పంపర మల్లేశం ఎంపిక కాగా, జిల్లా ఉపాధ్యక్షులుగా వడపల్లి రాజు, చొప్పరి బిక్షపతి, కూరాకుల శ్రీనివాస్, కాటా కృష్ణల్ని ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా నాయిని రామస్వామి, పిట్టల స్వరూప, దండు కుమార్, కండ్లకొల్ల కిషన్, దుస్సరి నాగరాజులు, కోశాధికారిగా లింగనబోయిన రాజు బాధ్యతలు స్వీకరించారు. 25 మందితో కూడిన కమిటీలో గోనెల వెంకన్న, చింతల శ్రీనివాస్, ఉదరి కవిత, అన్నెపు రమేష్, నీరటి సోమయ్య, బండి సంజీవులు, బోళ్ల రాఘవులు తదితరులు సభ్యులుగా చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తరాల చంద్రబాబు మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క మత్స్య కార్మిక సంఘం సభ్యుడికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే మత్స్యకారుల సమస్యలపై పోరాటం చేస్తానని, ఉచిత చేప పిల్లలకు బదులు సొసైటీలకు నగదు అందించాలని, మండల కేంద్రాల్లో ఆధునిక చేపల మార్కెట్లు నిర్మించాలని, ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు రూ.10 లక్షల వరకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, మహిళా సొసైటీలకు రూ.10 లక్షల రుణం, వయసు 50 దాటిన మత్స్యకారులకు పెన్షన్ కల్పించాలన్న డిమాండ్లు చేశారు. రిజర్వాయర్లలో నాసు, ముండ్ల కంపను తొలగించాలని, చేపల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఈ అంశాల సాధన కోసం ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

# తిరుమల శ్రీవారి సేవలో పాలకుర్తి ఎమ్మెల్యే



**తిరుమల, జూలై 28(అడుగు న్యూస్):** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రాజారామ్మోహన్ రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి వేద పండితుల ఆశీర్వాదం పొందారు. దర్శన అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల ప్రజల సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ దే

**దేవరుప్పుల, జూలై 28(అడుగు న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టపడి పనిచేస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం, ఆమె చిన్నమాడురు గ్రామంలో ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో, అలాగే పాలకుర్తి మండల కేంద్రంలో కొడకండ్ల మండల గ్రామాధ్యక్షులతో సమీక్ష సమావేశాల్లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రంభోజిగూడెం, చిన్నమాడురు ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. పేదల సంక్షేమం, రైతులకు న్యాయం, యువత ఉపాధికి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ కమిటీల ఏర్పాటు, మహిళల చైతన్య కార్యక్రమాలు, సోషల్ మీడియా వేదికగా ప్రచారం, యువత రాజకీయ చైతన్యం వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గ్రామాల సమస్యలను నేరుగా ప్రజలతో మాట్లాడి పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, నల్ల శ్రీరామ్, పాండు కృష్ణ, ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్, గోనె మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విత్తన రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

– సీడ్ కంపనీల ప్రతినిధులకు మంత్రి తుమ్మల ఆదేశం



**గద్వాల జూలై28 సాక్ష్యం న్యూస్** జోగులంబ గద్వాల జిల్లా సీడ్ పత్తి సాగు చేసిన రైతులకు పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గద్వాల జిల్లా రైతులు సుమారు50 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని,నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు డబ్బు చెల్లింపులు చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఎ కృష్ణామోహన్‌రెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు.ఇదే అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎంఎల్ఎ కృష్ణామోహన్‌రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి,సీడ్ కంపనీల ప్రతినిధులతో సచివాలయంలో మంత్రి తుమ్మల డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని,దేశానికి తలమానికమని అన్నారు.విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెల రోజుల్లోగా బకాయిలను రైతులకు వెంటనే చెల్లించాలని సీడ్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు.అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు,వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని,వారికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్లరూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.‾ైతుల లాభం, సౌకర్యం, వారి సంక్షేమమే మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు.

# జిల్లా అభివృద్ధికి జైపాల్ రెడ్డి కృషి మరువలేనిది

– రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్




**మహబూబ్ నగర్ జూలై 28 సాక్ష్యం న్యూస్** కేంద్ర మంత్రిగా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి జైపాల్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ కేంద్రమంత్రి ఎస్.జైపాల్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. కేంద్రమంత్రిగా దేశానికి, రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పార్లమెంట్ సమావేశాల్లో తన ప్రసంగాలతో ఆకట్టుకొని ఉత్తమ పార్లమెంటరీయన్ గా అవార్డు పొందారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. నేటి తరం రాజకీయ నాయకులు జైపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ టెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్ , సీజే బెనహర్, అమరేందర్ రాజు, సిరాజ్ ఖాద్రీ, లింగం నాయక్, అజ్మత్ అలీ, మహమ్మద్ అవెజ్ అహ్మద్, జహీర్, ప్రవీణ్, షా పైసల్, సుభాష్ ఖత్రి, అలిమ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)** పట్టణానికి చెందిన ఉమతుల్ రషీదా కు మంజూరైన ఒక లక్ష అరవై వేయిల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి ఆయన నివాసంలో లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నదీమ్ పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంత ఇంటి కల

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం



**మెట్ పల్లి( సాక్ష్యం న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంప్రసాద్ సోమవారం రోజు లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కొరకు పనులు ప్రారంభించిన సందర్భంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఇందిరమ్మ ఇల్లు నిర్మించే తీసుకురావడం ఎంతో సంతోషం గా ఉందని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలోని 18 వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రారంభోత్సవంలో నాయకులు పాల్గొనగా ఈ సందర్భంగా లబ్ధిదారులు వారిని సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, 25వ వార్డు ఇన్చార్జి రాంప్రసాద్, నాయకులు , మొహ్సిన్, సజ్జద్ , ముజ్జు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా సహాయకర్యదర్శిగా సాతిని చిరంజీవి ఎన్నిక

**నారాయణఖేడ్ జూలై 28( సాక్ష్యం న్యూస్ )** ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా 4వ మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా సహాయకర్యదర్శిగా ఎన్నకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్‌కి, డిప్టీ రాష్ట్ర కార్యదర్శి నర్సింలు గారికి,సి పి ఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్ ఉద్దీన్ కి, సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్,పి.అశోక్,దత్తు రెడ్డి మరియు ఎఐటీయూసి జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.



# అంగన్వాడీలకు ట్యాబ్‌లు ఇవ్వాలి

– మరిపెడలో సిఐటియు జిల్లా మహాసభలు

– సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 28 (సాక్ష్యం న్యూస్)** 2018లో ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడం వలన అంగన్వాడీ టీచర్లు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ట్యాబ్ లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మరిపెడలోని కనకదుర్గ ఫంక్షన్ హాలులో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ప్రాజెక్టు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ ఫోన్ లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల అంగన్వాడీ టీచర్లతో పాటు లబ్దిదారులు పలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ పరిరక్షణకై పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణకై ధ్యేయంగా పోరాడుతున్న సీఐటీయూ జిల్లా మహాసభలు అక్టోబర్ లో మరిపెడ కేంద్రంలో జరుగనున్నాయని, కార్మిక వర్గం సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏసుమళ్ళ సంపూర్ణ, ప్రాజెక్టు కార్యదర్శి సమ్మెట లలిత, వివిధ సెక్టార్ లీడర్లు జ్యోతి, రమ, కళమ్మ, విజయకుమారి, కవిత, మంగమ్మ, రజిత, ఉమ, చంద్రకళ, నీరజా తదితరులు పాల్గొన్నారు.

# షటిల్ అడుతూ గుండెపోటుతో కుప్పకూలి యువకుడు మృతి



**సికింద్రాబాద్, జులై 28 (సాక్ష్యం)..** షటిల్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఖమ్మం జిల్లా, తల్లాడకు మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు కుమారుడు గుండ్ల రాకేష్ (25) హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఉప్పల్ భగాయత్ లో ఉన్న ఎలైట్ బ్యాట్మింటన్ అకాడమిలో మిత్రులతో కలిసి షటిల్ అడానికి వెళ్లాడు. షటిల్ అడుతుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. రాకేష్, ను వెంటనే తోటి స్నేహితులు దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణించాడని తెలిపారు. కాగా ఈ మధ్య కాలంలో గుండె పోటు మరణాలు ఎక్కువైపోయాయి. వయసుతో సంబంధం లేకుండా అందరినీ గుండెపోట్లు బలి తీసుకుంటున్నాయి. ఆరోగ్యంగా ఉండి నవ్వుతూ, తుళ్లుతూ తిరిగే వారు కూడా ఉన్నట్టుండి ప్రాణాలు పోగట్టుకుంటున్నారు. తాజాగా 25 ఏళ్ల ఓ యువకుడు రాకేష్ గుండెపోటు కారణంగా ప్రాణాలు పోగొట్టుకున్నాడు. షటిల్ అడుతూ ఉన్నట్టుండి నేలపై పడిపోయాడు. అక్కడికక్కడే షటిల్ కోర్టులోనే ప్రాణం నిడిచాడు.

# ఉచిత వైద్య శిబిరం

– గుగులోతు డాక్టర్ రవి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 28 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఎల్లారిగూడెం గ్రామం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో మొత్తం 40మంది పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది.డాక్టర్ రవి మాట్లాడుతూ వర్ష కాలంలో దోమల ద్వారా వ్యాపించే, వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, మెదడు వాపు, బోధకాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీవో సోమ్లాల్ పల్లె దవాఖాన సిబ్బంది తరణి హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ,సుదర్శన్, ఆచార్యులు, కార్యదర్శి లెనిన్,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య ఏ ఎన్ ఎం ఎస్, విజయ, ఆశాలు గణిత, మాధవి, రాహేల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి









**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూలై.28 (సాక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా సీరోలు మండలం కాంపెల్లిగ్రామానికి చెందిన పుల్సాని రజిత, పుల్సాని శశిరేఖ తమ భూమి పి.ఓ.బి లో ఉందని అట్టి దాని నుండి తీసివేసి తమకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా సి ఐ టి యు ఉపాధ్యక్షులు బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా ఎంపిక అయిన విద్యార్థులకు వెంటనే కార్పొరేట్ స్కూళ్ళలో అడ్మిషన్ ఇప్పించాలని, వారికి కావలసిన పుస్తకాలు, ఇతర వస్తువులు ఎలాంటి రుసుం లేకుండా ఇప్పించాలని కోరారు. గార్ల మండలం మర్రిగూడెం,లోక్యాతండ కు చెందిన భూక్య కిషన్ తనకు ఉన్న భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు సర్వే డిపార్ట్మెంట్ వారు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చినప్పటికీ అట్టి భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అడ్డు పడుతున్నారని, తన భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు పర్మిషన్ ఇవ్వగలరని కోరారు. నేరెడ గ్రామానికి చెందిన రైతులు గతంలో (1970-72) లో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అప్పటి ప్రభుత్వం సర్వే నెం.545/1 లో గల 4 ఎకరాల 14 గుంటల భూమిని 47 మందికి సూమారు 14 గుంటల చొప్పున ఇచ్చారని, ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని, 2013-14 సం.లో మా పేర్లు రెవెన్యు రికార్డుల నుండి తొలగించారని అట్టి భూమి ప్రభుత్వ భూమి అని దుష్ప్రచారం చేస్తున్నారని తమరు మాకు న్యాయం చేయాలని కోరారు.బయ్యారం మండల బయ్యారం గ్రామ పంచాయతీకి చెందిన సిరిగద్దె మంజుల తన భర్త ఇర్సులాపురం గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న క్రమంలో 2003 సం.లో మరణించారని తనకు ఎలాంటి జీవనాధారం లేదని తనకు బయ్యారం గ్రామ పంచాయతీలో నైట్ వాచ్ మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబందించి (169 ) వచ్చిన దరఖాస్తులను సంబందిత శాఖా అధికారులకు చర్యలకై ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, మైనారిటీ డెవలప్మెంట్ అధికారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, ఇంచార్జ డి.డబ్ల్యూఓ శిరీష, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఎల్.డి.ఎం. యాదగిరి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్,, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గిల్ ప్రత్యర్థికి స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తే బాగుండేది

### బెన్ స్టోక్స్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సునీల్ గావస్కర్

మాంచెస్టర్ టెస్టు చివరి రోజున ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి టెస్ట్ తర్వాత స్టోక్స్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వారికే తగిలాయని గుర్తు చేశారు. ముందస్తు 'డ్రా' ఎత్తులు వేసిన బెన్‌స్టోక్స్‌కు గిల్ కొన్ని ప్రశ్నలు సంధించి ఉంటే బాగుండేదని భారత్ సారథికి సూచించారు. అంతేకాకుండా టెస్టు క్రికెట్ చరిత్రలో ఈ మ్యాచ్ నిలిచిపోతుందని, టీమ్‌ఇండియా పోరాటం అద్భుతమని కొనియాడారు'నాకు ఇది చాలా సంతృప్తి ఇచ్చిన మ్యాచ్. భారత జట్టు ఆడిన తీరుపై నేను చాలా గర్వపడుతున్నా. కేవలం నాలుగు వికెట్లను మాత్రమే ప్రత్యర్థికి ఇచ్చారు. మంచి పిచ్, ఫ్లాట్ పిచ్ ఏదైనా సరే తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పుడు ప్లేయర్ల ఆట ఆకట్టుకుంది. అయితే నేను ఇక్కడ నేను ఇంగ్లాండ్ జట్టును చాలా ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నా. బర్మింగ్ హామ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌కు భారత జట్టు 600ం టార్గెట్‌ను ఇచ్చింది. ఆ సమయంలో టీమ్‌ఇండియా భయపడిందని అంటూ ఇంగ్లాండ్ నుంచి వ్యాఖ్యలు వినిపించాయి. అంతకుముందు లీడ్స్‌లో 370ం లక్ష్యాన్ని కొట్టిన జోష్‌లో ఎంతైనా కొడతామని ఇంగ్లాండ్ ప్రగల్భాలు పలికింది. కానీ రెండో టెస్టులో మాత్రం 336 పరుగుల తేడాతో ఓడింది. మరి ఆ ధైర్యం ఏమైంది?' అని గావస్కర్ వ్యాఖ్యానించాడు. అలాగే శుభ్‌మన్ గిల్ కూడా ప్రత్యర్థికి గట్టిగా బదులు ఇచ్చి ఉంటే బాగుండేదని సునీల్ గావస్కర్ అన్నారు. ఈ విషయంలో కాస్త కఠినంగా వ్యవహరించాలని, మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చుంటే బాగుండేదని సూచించారు. అప్పుడు స్టోక్స్‌కు కొన్ని ప్రశ్నలు సంధించమని గిల్‌కు చెప్పేవాడినని అన్నారు. 'నువ్వు ఎందుకు 311 పరుగుల వరకూ ఆధిక్యం తీసుకెళ్లావు? 240 పరుగుల లీడ్‌తో సరిపెట్టుకోవచ్చుగా? కనీసం బెన్ స్టోక్స్ సెంచరీ తర్వాతనైనా డిక్లేర్డ్ చేయొచ్చుగా? అప్పుడు మీ బౌలర్లకు అదనంగా మరో గంట సమయం ఇవ్వొచ్చుగా?' అనే ప్రశ్నలు అడిగించేవాడిని అన్ని తెలిపారు. అయితే, గిల్ అలా అడుగుతాడని అనుకోలేదని, అతడు మరీ సున్నితంగా ఉండే వ్యక్తి అని చెప్పారు. కానీ, తాను మాత్రం కచ్చితంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రశ్నించేవాడినేని తెలిపారు. ఇప్పుడైనా ఇవే ప్రశ్నలు అడుగుతానని గావస్కర్ వ్యాఖ్యానించారు.

# టెస్ట్ సిరీస్ గెలుపుపై భారత్ దృష్టి

## పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశం

మాంచెస్టర్‌లో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో భారత్ క్లిష్ట పరిస్థితులను అధిగమించి మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ముఖ్యంగా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ధైర్యసాహసాలు జట్టును ఓటమి నుండి కాపాడాయి. అయితే ఈ టెస్ట్ తర్వాత భారత్ ఇప్పటికీ సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ ఐదవ, చివరి టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని ఓవల్ మైదానంలో జూలై 31 నుండి ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ ప్రస్తుతం 2-1తో ఆధిక్యంలో ఉంది. భారత్ ఇప్పుడు ట్రోఫీని గెలుచుకునే అవకాశం లేదు. కానీ సిరీస్‌ను డ్రా చేసుకోవడం ద్వారా గౌరవప్రదమైన పునరాగమనం చేసే అవకాశం ఖచ్చితంగా ఉందనే చెప్పవచ్చు.అయితే ఈ నిర్ణయాత్మక టెస్ట్ కు ముందు.. టీం ఇండియా గాయాలు, ఫామ్ అనే రెండు సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే చివరి టెస్ట్ కోసం భారత జట్టులో కనీసం నాలుగు మార్పులు జరిగే అవకాశం ఉంది. మాంచెస్టర్ టెస్ట్ డ్రా అవ్వడం భారత్ కు ఖచ్చితంగా ఉపశమనం కలిగించిందనే చెప్పవచ్చు. కానీ ఓవల్ టెస్ట్ కోసం భారత్ సన్నాహాల్లో అతిపెద్ద అడ్డంకి ఇద్దరు కీలక ఆటగాళ్ళు రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో లేకపోవడం.మాంచెస్టర్ టెస్ట్ సందర్భంగా భారత టెస్ట్ జట్టు వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ రిషబ్ పంత్ కాలి వేలుకు గాయం అయ్యింది. దీంతో అతను ఐదవ టెస్ట్‌కు దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చే అవకాశం ఉంది. పంత్ స్థానంలో ఎన్ జగదీసన్‌ను జట్టులోకి తీసుకున్నప్పటికీ, జురెల్‌కు ఆడే అవకాశం లభించే అవకాశం ఉంది. జురెల్ కూడా ఇండియా ఎ జట్టులో సభ్యుడు, కాబట్టి అతనికి జగదీసన్ కంటే కొంచెం ఎక్కువ అనుభవం ఉంది.జట్టు ప్రధాన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా షెడ్యూల్ ప్రకారం ఈ సిరీస్‌లో కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడాల్సి వచ్చింది.ఇప్పుడా కోటా పూర్తయింది. అతను ఓవల్ టెస్ట్‌లో ఆడకపోవడం దాదాపు ఖాయం. అయితే మ్యాచ్ తర్వాత ప్రెస్ మీట్ లో గౌతమ్ గంభీర్ తన ఆటపై సస్పెన్స్ వ్యక్తం చేశాడు. మొదటి రెండు టెస్టులు ఆడిన ఆకాశ్‌దీప్ సింగ్‌ను తిరిగి అతని స్థానంలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నాల్గవ టెస్ట్‌లో ఫిట్‌నెస్ కారణంగా అవుట్ అయ్యాడు.నాల్గవ టెస్ట్‌లో చేస్తున్నాడు. అర్ష్‌దీప్ సింగ్ ఫిట్‌గా లేకపోతే, ప్రసిద్ధ్ కృష్ణను తీసుకునే ఛాన్స్ ఎక్కువగా ఉంది. నాల్గవ టెస్ట్‌లో శార్దూల్ ఠాకూర్‌కు ఆల్ రౌండర్‌గా అవకాశం లభించింది. కానీ అతను బౌలింగ్ లో ప్రభావం చూపలేకపోయాడు . బ్యాటింగ్‌లో అంతగా రాణించలేదు. అతని స్థానంలో అదనపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను చేర్చుకోవాలని జట్టు పరిశీలిస్తోంది. కుల్దీప్ తిరిగి రాకపోతే, కరుణ్ నాయర్ తిరిగి వచ్చే అవకాశం కూడా ఉండవచ్చు. కానీ కుల్దీప్‌కు అవకాశం వస్తే, నాయర్ బ్యాట్స్‌మన్‌గా జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం లేదు. టాప్ ఆర్డర్‌లో సాయి సుదర్శన్ రెండవ ఇన్నింగ్స్‌లో డకౌట్ అయినప్పటికీ.. మొదటి ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నాడు.



ఆకాష్‌దీప్ స్థానంలో ఆడిన అన్షుల్ కాంబోజ్ అంతగా రాణించలేదు. అతని స్పీడ్ లైన్-లెంగ్త్ నిరుత్సాహ పరిచాయి. అతనికి ఫిట్‌నెస్ సమస్యలు ఉండటంతో అతన్ని తొలగించి అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ అరంగేట్రం చేసే అవకాశం ఉండవచ్చు. నాల్గవ టెస్ట్‌కు ముందు అర్ష్‌దీప్ గాయపడ్డాడు. కానీ ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. నెట్స్‌లో బౌలింగ్

**ఓవల్‌లో జరిగే 5వ టెస్ట్ కోసం భారత సంభావ్య ప్లేయింగ్ 11:**
శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్ సింగ్, అర్ష్‌దీప్ సింగ్/ప్రసిద్ధి కృష్ణ.

# ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా దివ్య దేశ్‌ముఖ్

## ఫైనల్లో కోనేరు హంపి ఓటమి

ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. టైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు. దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళ్లు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైన్‌లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్‌ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది. ఫైనల్‌లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తున్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి ఆడిన టోర్నీలు కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందింది దివ్య. ఆ తర్వాత 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా దివ్య ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందుకుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది.



గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించడానికి, ఒక ఆటగాడు మూడు %+వీ% నార్మ్‌లను, 2500 రేటింగ్‌ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరెక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కోనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్‌లు , 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది. దివ్య అక్రమణాత్మక , టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది. దివ్య దేశ్‌ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్‌ను గెలుచుకుంది, కోనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు. కోనేరు హంపితో పోలిస్తే దివ్య దేశ్‌ముఖ్ పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపుర్‌కు చెందిన దివ్య, సీనియర్ విభాగంలో తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్‌ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ జాగ్‌యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది. ఇక మహిళల ప్రపంచ ఛాంపియన్ గా నిలిచిన దివ్య దేశ్‌ముఖ్‌ను విశ్వనాధన్ ఆనంద్ అభినందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇది ఉక్కంఠ భరితమైన పోరుని, కోనేరు హంపి కూడా మంచి ఆటతీరు పోరాటస్ఫూర్తిని కనబర్చారని తెలిపారు. భారత చదరంగానికి ఇది సంబరాలను తెచ్చిన విజయం ఇది అంటూ రాసుకొచ్చారు.

## పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే

### టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవడంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ సంతోషం వ్యక్తం చేశాడు. భారత జట్టు అద్వితీయమైన పోరాటంతోనే ఇది సాధ్యమైందని కొనియాడాడు.



గాయంతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత పొగిడినా తక్కువేనన్నాడు. ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అజేయ శతకాలతో చెలరేగి టీమిండియాను గట్టెక్కించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గౌతం గంభీర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తమ ఆటగాళ్ల సెంచరీల ముందు డ్రా కోసం ప్రయత్నించిన బెన్ స్టోక్స్ తీరును తప్పుబట్టాడు. 'ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం గర్వంగా ఉంది. చాలా మంది మా జట్టును తక్కువ అంచనా వేసారు. కానీ మా ఆటగాళ్లు అద్భుతమైన పోరాటంతో ఓటమి నుంచి గట్టెక్కించారు. దేశం కోసం మా ఆటగాళ్లు పోరాడుతారు. శుభ్‌మన్ గిల్ ప్రతిభపై ఎలాంటి సందేహం అవసరం లేదు. క్రికెట్ గురించి తెలియని వారికే అతనిపై సందేహాలు ఉంటాయి. శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ ఏ మాత్రం భారం కాదు. రిషభ్ పంత్ కాలికి గాయమవ్వడంతో ఆఖరి టెస్ట్‌కు దూరమయ్యాడు. విరిగిన కాలుతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే. అతని పోరాటం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది.'అని గంభీర్ తెలిపాడు.ఈ మ్యాచ్‌ను ముందుగానే డ్రా చేయాలని బెన్ స్టోక్స్ కోరడాన్ని గంభీర్ తప్పుబట్టాడు. ఇది సరైన చర్య కాదని, ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా సెంచరీలకు చేరువగా ఉంటే స్టోక్స్ డ్రాకు అంగీకరించేవాడా? అని ప్రశ్నించాడు. 'జడేజా, వాషింగ్టన్ సుందర్ అద్భుత బ్యాటింగ్‌తో సెంచరీలకు చేరువైనప్పుడు డ్రాకు ఎలా అంగీకరిస్తాం.

# మాంచెస్టర్ టెస్టులో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన టీమిండియా

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో ఉత్కంఠభరితంగా సాగిన నాలుగో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో రెండు రోజుల ముందు భారత జట్టు ఓటమి ఖాయమనిపించింది. సిరీస్ 3-1 అవుతుందని మ్యాచ్ చేజారిపోతున్నట్లు కనిపించింది. కానీ భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ బ్యాట్స్‌మెన్ కెఎల్ రాహుల్, ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. అంతా అనుకున్నట్లుగానే చాలా కాలం కిందటి నాటింగ్ హాట్ టెస్టు స్ఫూర్తిని మళ్లీ ప్రదర్శించారు. దాంతో ఓడిపోయే మ్యాచ్‌ను టీమ్ ఇండియా డ్రాగా ముగించింది. నాలుగో టెస్టులో భారత్ ఓటమి గండం గట్టెక్కి సగర్వంగా నిలిచిందంటే ఆ నలుగురే కారణం. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ అర్ధ సెంచరీలతో 358 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో కెఎల్ రాహుల్ కూడా 46 పరుగులు సాధించాడు. లోయర్ ఆర్డర్ కాస్త పోరాడటంతో భారత్ 300 స్కోర్ చేయగలిగింది.ఓపెనింగ్ బ్యాటర్లు బెన్ డకెట్ 94 పరుగులు, జాక్ క్రాలీ 84 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. ఆ తర్వాత జో రూట్ 150 పరుగులు, కెప్టెన్ బెన్ స్టోక్స్ 141 పరుగులతో శతకాలు చేయడంతో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ అవసరమా అనే స్థితికి చేరుకుంది. ఇంగ్లాండ్ మూడో రోజు, నాలుగోరోజు ఆటలో 669 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్ లో ఏకంగా 311 పరుగుల ఆధిక్యాన్ని ఇంగ్లాండ్ సాధించింది.నాలుగో రోజు ఆటలో భారత్ ఓడిపోవడం ఖాయమని అంతా అనుకున్నారు. టీమిండియా ఒక్క పరుగు కూడా చేయకుండానే రెండు వికెట్లు కోల్పోయింది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఖాతా తెరవకుండానే క్రిస్ వోక్స్ బౌలింగ్ లో పెవిలియన్ చేరారు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ అవుట్ కావడంతో భారత్ 311 పరుగుల స్కోరు చేస్తుందా అనిపించింది. ఒకవేళ ఈ స్కోర్ చేసినా రెండో ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ చేయడానికి స్కోరు కూడా లేదు. జైస్వాల్, సాయి సుదర్శన్ అవుటయ్యాక కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా అడ్డుగోడలా నిలబడ్డారు. మరోవైపు పరుగులు చేస్తూ ఇన్నింగ్స్ నిలబెట్టారు. నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ ఆధిక్యం కేవలం 137 పరుగులకు పరిమితం చేశారు. ఇంగ్లండ్ గెలవాలంటే చివరి రోజు 8 వికెట్లు తీయాలి. వాస్తవానికి అది పెద్ద విషయం కాదు. కానీ గిల్ సెంచరీ, రాహుల్ 90 స్కోరుతో భారత్ కొంచెం పటిష్టంగా కనిపించింది. అదే ఊపుతో వికెట్లు ఇవ్వకుండా మ్యాచ్ ను డ్రా చేసే దిశగా బ్యాటింగ్ చేశారు. .మ్యాచ్ ఐదవ రోజున కెఎల్ రాహుల్ 90 పరుగులకు అవుట్ అయ్యాడు. తర్వాత సెంచరీ హీరో గిల్ 103 పరుగుల వద్ద ఔటయ్యాడు.



గాయంతో ఉన్న పంత్ బదులుగా వాషింగ్టన్ సుందర్ క్రీజులోకి వచ్చాడు. రవీంద్ర జడేజా, సుందర్ ఏమాత్రం తడబాటుకు లోనుకాకుండా తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ కొనసాగించారు. రవీంద్ర జడేజా 107 పరుగులు, సుందర్ 101 పరుగులతో నాటౌట్ గా నిలిచారు. ఇంగ్లాండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఓడిపోయే మ్యాచ్ డ్రా చేశారు. మూడో టెస్టులో విజయానికి చేరువైన సమయంలో భారత్ ఆలౌటైంది. ఈసారి అలాంటి తప్పిదాలు చేయకుండా వికెట్లు కాపాడుకుంటూ పరుగులు సాధించారు. వీరి సెంచరీలు అడ్డుకునేందుకు చివర్లో బెన్ స్టోక్స్ షేక్ హ్యాండ్ ఇచ్చినా డ్రా చేసుకోవడానికి జడేజా, సుందర్ నిరాకరించారు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి టెస్టు మ్యాచ్ ను వీక్షించేలా చేశారు.



## యశ్ రాజ్ ఫిల్మ్ బ్యానర్‌పై ఇండియన్ ఐకానిక్ యాక్టర్స్ హృతిక్ రోషన్, ఎన్టీఆర్ నటించిన వార్ 2 ట్రైలర్ సెన్సేషన్ .. హిందీ, తెలుగు భాషల్లో అత్యధిక వ్యూస్‌తో సరికొత్త హిస్టరీ

వార్ 2 ట్రైలర్‌లో పాన్ ఇండియన్ స్టార్స్ హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఫెరోషియస్ లుక్‌లో అదరగొట్టారు. నువ్వా నేనా అన్నట్లుగా పోటీపడుతూ హృతిక్, ఎన్టీఆర్ మధ్య సాగే యాక్షన్ సీక్వెన్స్ ఈ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచాయి. టాప్ నాచ్ విజువల్స్, బీజీఎమ్‌తో పాటు ఐ ఫీస్ట్‌గా సాగుతూ ఆడియెన్స్‌కు గూస్ బంప్స్‌ను కలిగించింది. ట్రైలర్...ఈ సినిమాపై ఉన్న అంచనాల్ని రెట్టింపు చేసింది. ఇద్దరు మెగాస్టార్స్ విశ్వరూపాన్ని సిల్వర్ స్క్రీన్‌పై చూసేందుకు ఫ్యాన్స్ ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న వార్ 2 చిత్రాన్ని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు.

నాలుగు వందల కోట్ల బడ్జెట్‌తో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ యశ్ రాజ్ పిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వార్ 2 సినిమాకు శ్రీధర్ రాఘవన్ కథను అందిస్తున్నారు.

వార్ 2 ట్రైలర్‌లో దేశ రక్షణే తమ ప్రథమ కర్తవ్యం అంటూ హృతిక్ రోషన్, ఎన్టీఆర్ చేసిన ప్రమాణం ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ ఛాలెంజ్‌తోనే సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ క్యారెక్టర్స్ ఎంత ఇంటెన్స్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటాయన్నది మేకర్స్ చూపించారు. ట్రైలర్‌లో సినిమా కథేమిటి, అసలు ఏజెంట్ ఎవరు అన్నది రివీల్ చేయకుండా ఆడియెన్స్‌లో సస్పెన్స్ క్రియేట్ చేశారు మేకర్స్. ట్రైలర్‌లో స్టోరీకి సంబంధించి ఎలాంటి హింట్ ఇవ్వకుడదనే ఐడియా ప్రొడ్యూసర్‌దేనని రైటర్ శ్రీధర్ రాఘవన్ అన్నారు. శ్రీధర్ రాఘవన్ మాట్లాడుతూ...మాతృభూమి రక్షణ కోసం డేంజరస్ కోవర్ట్ ఆపరేషన్‌లోకి ఇద్దరు ఏజెంట్స్ అడుగుపెడతారు. దేశం కోసం అవసరమైతే ప్రాణ త్యాగానికి వెనుకాడని వారి ధైర్యసాహసాలను, పోరాటాన్ని చాటిచెబుతూ స్పై యూనివర్స్ ప్రమాణం ఉంటుంది. ఈ ప్రమాణం సినిమా కథను, హీరోయిజాన్ని ఎలివేట్ చేస్తూ ఆడియెన్స్‌కు థియేటర్లలో హై ఫీల్ ఇస్తుంది. దేశం కోసం పోరాడే ఇద్దరు ఏజెంట్లు ఒకరితో మరొకరు ఎందుకు తలపడాల్సివచ్చింది అన్నది సినిమాలో క్యూరియాసిటీని కలిగిస్తుంది. అసలు ఈ ఇద్దరిలో నిజమైన ఏజెంట్ ఎవరు? వారిద్దరి మధ్య ఉన్న లింక్ ఏమిటన్నది థ్రిల్లింగ్‌ను పంచుతుంది అని శ్రీధర్ రాఘవన్ చెప్పారు.

వార్ 2 మూవీ తెలుగు హిందీ, భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుంది. ఈ స్పై యాక్షన్ మూవీలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఐకానిక్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్ 25 ఏళ్ల నట ప్రస్థానాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసేలా వార్ 2 ఉండబోతున్నట్లు మేకర్స్ పేర్కొన్నారు.

## దుల్కర్ సల్మాన్ బర్త్ డే సందర్భంగా ప్రముఖ నిర్మాణ సంస్థలు గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో లైట్ బాక్స్ మీడియా రూపొందిస్తోన్న పాన్ ఇండియా మూవీ 'ఆకాశంలో ఒక తార' గ్లింప్స్ విడుదల

దుల్కర్ సల్మాన్.. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో బహుభాషా నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకున్న యాక్టర్. ఎన్నో వైవిధ్యమైన, సరికొత్త పాత్రలతో ఆయన మెప్పిస్తున్నారు. ఈ విలక్షణత కారణంగానే ఆయన చేస్తున్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు కూడా ఆదరిస్తున్నారు. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ చిత్రాలు మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ వంటివే అందుకు ఉదాహరణలు. ఈ వెర్సటైల్ యాక్టర్ ఇప్పుడు వినూత్నకథా శైలితో యూనిక్ సినిమాలను తెరకెక్కించే యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ పవన్ సాధినేనితో చేతులు కలిపారు. ఆ సినిమాయే 'ఆకాశంలో ఒక తార'.

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలైన గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో లైట్ బాక్స్ మీడియా బ్యానర్‌పై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ బ్యానర్స్ మద్ధతుతో రూపొందుతోన్న ఈ సినిమా తనదైన ప్రత్యేకతను చాటుకుంటోంది. జూలై 28న దుల్కర్ సల్మాన్ పుట్టినరోజు ఈ సందర్భంగా 'ఆకాశంలో ఒక తార' మేకర్స్ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ సున్నితమైన భావోద్వేగాలతో ప్రేక్షకుల హృదయాన్ని హత్తుకుంటూ ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లింది.

ఈ గ్లింప్స్‌ను గమనిస్తే మన సాధారణ జీవితంలో కనిపించే క్షణాలను అందంగా చూపించారు. దుల్కర్ సల్మాన్ ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా కనిపిస్తూ ప్రతి ఫ్రేమ్‌కి ప్రత్యేకతను తీసుకొచ్చారు. చివర్లో ఓ స్కూల్ గర్ల్ పరుగెత్తే సీన్ ఎంత సాదాసీదాగా ఉన్నా అది ప్రేక్షకుల మదిలో చెరగని ముద్రవేసింది. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ ఈ గ్లింప్స్‌కి అద్భుతమైన సంగీతాన్ని అందించారు.ఈ గ్లింప్స్‌తో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది.

గ్లింప్స్‌లో దుల్కర్ సల్మాన్ ప్రెజన్స్ మరింత ఎఫెక్టివ్‌గా ఉంది. డిఫరెంట్ కథలతో సినిమాలను ఎంచుకోవ



టంలో దుల్కర్ తన ప్రత్యేకతను మరోసారి చూపించారనే విషయం గ్లింప్స్‌తో స్పష్టమైంది. ఆయన నటనకు పవన్ సాధినేని క్రియేటివ్ విజన్ తోడై 'ఆకాశంలో ఒక తార' మూవీ ఓ మెమొరబుల్ మూవీగా మన ముందుకు రానుంది. సినిమాలోని గొప్ప భావోద్వేగాలుంటాయనే విషయం గ్లింప్స్ చూస్తుంటే స్పష్టమవుతుంది. సుజిత్ సారంగ్ సినిమాటోగ్రఫీ, శ్వేత సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్ మరింత ప్లస్ అవుతున్నాయి.

ఇంత చక్కటి నటీనటులు, టెక్నికల్ టీమ్ కాంబోతో 'ఆకాశంలో ఓ తార' చిత్రం తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో ప్రేక్షకులను అలరించేలా రూపుదిద్దుకుంటోంది.

## 'యముడు' పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను.. ఆడియో లాంచ్ ఈవెంట్‌లో ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్

మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్‌గా 'యముడు' అనే చిత్రాన్ని జగన్నాధ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు 'ధర్మో రక్షతి రక్షితః' అనేది ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఇది వరకే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ అన్నీ కూడా సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. తాజాగా యముడు ఆడియోలాంచ్ ఈవెంట్‌ను సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మొదటి పాటను ప్రియాంక, మల్లిక లాంచ్ చేశారు. రెండో పాటను బెక్కం వేణుగోపాల్ గారు రిలీజ్ చేశారు. మూడో పాటను కే మ్యూజిక్ సీఈవో ప్రియాంక గారు, యముడు నాలుగో పాటను మల్లిక గారు రిలీజ్ చేశారు. అనంతరం..

బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ .. 'ప్రతీ ఏడాది వందల చిత్రాలు వస్తుంటాయి. అందులో కొంత మందికి మాత్రమే సక్సెస్ వస్తుంది. చిన్న చిత్రాలు ఈ మధ్య వండర్లు క్రియేట్ చేస్తున్నాయి. చిన్న ప్రయత్నాలే పెద్ద విజయాల్ని సాధిస్తున్నాయి. అలా ఈ 'యముడు' చిత్రం పెద్ద విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. జగదీష్ ఎన్నో కష్టాల్ని ఎదుర్కొని హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా మారి 'యముడు' సినిమాను తీశారు. మొదటి చిత్రాన్నే ఇంత ప్రయోగాత్మకంగా తీయడం గొప్ప విషయం. భవానీ ఇచ్చిన సంగీతం బాగుంది. ఈ మూవీతో చాలా మంది కొత్త ఆర్టిస్టులు, టెక్నీషియన్లు పరిచయం కాబోతోన్నారు. శ్రావణి శెట్టికి సరైన బ్రేక్ రావాలని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



జగదీష్ ఆమంచి మాట్లాడుతూ .. 'మిడిల్ క్లాస్ ఫ్యామిలీలో పుట్టి.. సినిమా మీద మక్కువతో ఇండస్ట్రీలోకి వచ్చి.. ఈ రోజు 'యముడు' సినిమాతో ఇక్కడి వరకు వచ్చాను. ప్రస్తుతం ఎక్కడ చూసినా కుట్రలు, హత్యలు, అక్రమ సంబంధాలకు సంబంధించిన వార్తలే కనిపిస్తున్నాయి. ఆ పాయింట్‌లతోనే ఈ చిత్రాన్ని తీశాం. అందరినీ ఆకట్టుకునేలా మా చిత్రం ఉంటుంది' అని అన్నారు.

శ్రీ మల్లిక మాట్లాడుతూ .. 'మా 'యముడు' సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాను. చాలా డిఫరెంట్ కథతో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. మా మూవీని అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుతున్నాను' అని అన్నారు.

శ్రావణి శెట్టి మాట్లాడుతూ .. ''యముడు' లాంటి చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మన జీవితంలో జరిగే ఘటనల్నే, చేసే తప్పుల్నే ఇందులో చూపించబోతోన్నారు. అందరికీ కనెక్ట్ అయ్యేలా ఈ చిత్రం ఉంటుంది. శివ మంచి స్క్రీన్ ప్లేని రాశారు. జగదీష్ ప్రాణం పెట్టి ఈ చిత్రాన్ని చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కూడా ఆయన ముందుకు వెళ్తూనే ఉంటారు. నాకు సహకరించిన 'యముడు' టీంకు థాంక్స్' అని అన్నారు.

ఆకాష్ మాట్లాడుతూ .. 'జగదీష్ గారు ఈ చిత్రానికి మెయిన్ పిల్లర్. ఈ మూవీ అద్భుతంగా వచ్చింది. నా ఈ ప్రయాణంలో శివ ఎప్పుడూ అండగా నిలిచారు. భవానీ రాకేష్ అందించిన పాటలు అందరినీ ఆకట్టుకుంటాయి. నన్ను సపోర్ట్ చేసిన టీంకు థాంక్స్' అని అన్నారు.


భవానీ రాకేష్ మాట్లాడుతూ .. 'మా 'యముడు' సినిమాకు అవకాశం ఇచ్చిన జగదీష్ గారికి థాంక్స్. ఈ ప్రయాణంలో శివ నాతో మూడేళ్లుగా ప్రయాణిస్తూనే ఉన్నారు. నాకు సపోర్ట్ చేసిన టీం అందరికీ థాంక్స్. ఈ మూవీలోని పాటలు అందరినీ ఆకట్టుకునేలా ఉంటాయి' అని అన్నారు.

స్క్రీన్ ప్లే రైటర్ శివ మాట్లాడుతూ .. ''యముడు' సినిమా అద్భుతంగా వచ్చింది. టెక్నికల్‌గా ఈ చిత్రం మెప్పిస్తుంది. నా స్నేహితుడు భవానీ శంకర్ మంచి పాటల్ని ఇచ్చారు. జగదీష్ గారు ఈ మూవీ కోసం ప్రాణం పెట్టారు. ఎంతో కష్టపడి పని చేసిన టీం అందరికీ థాంక్స్' అని అన్నారు.

కెమెరామెన్ విష్ణు మాట్లాడుతూ .. 'జగదీష్ గారికి అన్ని క్రాఫ్ట్‌ల మీద గ్రిప్ ఉంది. 'యముడు' సినిమా అద్భుతంగా వచ్చింది. భవానీ రాకేష్ మంచి పాటల్ని ఇచ్చారు. శివ స్క్రీన్ ప్లే బాగుంటుంది. అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

## సంపత్ నంది ఆవిష్కరించిన "ఫైటర్ శివ" ఫస్ట్ లుక్ పోస్టర్

అరుణగిరి ఆర్ట్స్ మరియు కౌండిన్య ప్రొడక్షన్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఫైటర్ శివ .ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటుంది. కాగా ఈ చిత్రం యొక్క ఫస్ట్ లుక్ పోస్టర్ని దర్శకులు సంపత్ నంది గారి చేతుల మీదుగా నేడు విడుదల చేశారు. ఈ చిత్రం కి ప్రభాస్ నిమ్మల దర్శకత్వం వహిస్తున్నారు మణికంఠ, కథానాయకుడుగా ఐరా బన్సాల్ కథానాయ కిగా నటించారు. ఈ చిత్రంలో ఇన్విస్టిగేషన్ ఆఫీసర్గా సునీల్ మరియు వికాస్ వశిష్ట ప్రత్యేక పాత్రలు పోషించారు.



## అర్జున్ చక్రవర్తి' సినిమా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో ఉంటుంది

### అందరికీ నచ్చుతుంది. బ్లాక్ బస్టర్ కొడుతున్నాం: టీజర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర &టీం

### –బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి లాంచ్ చేసిన 'అర్జున్ చక్రవర్తి' గ్రిప్పింగ్ టీజర్

**విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఈ రోజు బ్లాక్ బీస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. ఓ కబడ్డీ ఆటగాడి నిజజీవితాన్ని ఆధారంగా తీసుకొని రూపొందిన ఈ మూవీ టీజర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. సినిమాని బిగ్ స్క్రీన్‌పై చూడాలనే క్యురియాసిటీని టీజర్ మరింతగా పెంచింది.**

టీజర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఒక తల్లి బిడ్డకు జన్మనివ్వడానికి 9నెలలు మోస్తుంది. నేను కూడా ఈ సినిమాని మీకు చూపించడానికి తొమ్మిదేళ్లుగా మోశాను. నేను 12 ఏళ్ల పిల్లాడిగా ఉన్నప్పుడు ఒక పర్సన్ ని కలిసాను. ఆ పర్సన్ పేరు అర్జున్ చక్రవర్తి. ఆయన దగ్గర నేను కబడ్డీ ట్రైనింగ్ కోసం వెళ్ళినప్పుడు ఆయన ఒక కథ చెప్పారు. అది నా మనసులో అలాగా నాటుపోయింది. ఆ కథని ఎలాగైనా ప్రపంచానికి చెప్పాలి భావించను. అలా ఈ కథ నేను డైరెక్టర్ కావడానికి డ్రైవ్ చేసింది. నిర్మాత శ్రీని గారికి కథ చెప్పిన తర్వాత ఆయనకి నచ్చింది. వెంటనే ఓకే చెప్పారు. నాకు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. నేను అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువైంది. అయినప్పటికీ ఆయన ఎక్కడ కూడా రాజీ పడకుండా ప్రాజెక్టుకు కావలసిన ప్రతిదీ అద్భుతంగా సమకూర్చారు. ఆయన సపోర్ట్ లేకుండా ఈ సినిమా నేను చేసే వాడినే కాదు. ఈ ఆరేళ్ల జర్నీలో ఆయన ప్రతి



మూమెంట్ లో సపోర్ట్ చేశారు. ఈ సినిమాని 120 లొకేషన్స్ లో షూట్ చేశాం. మా హీరో విజయ్ గారు ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఎలాంటి ఫిజికల్ ట్రాన్స్ఫర్మేషన్ కావాలన్నా అది చేసి చూపించారు. మైనస్ డిగ్రీల్లో షూట్ చేసాం. డిఓపి జగదీష్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేసాడు. మేము అనుకున్నది తీయడానికి ఎంతకైనా సాహసించారు. సినిమాలో మ్యూజిక్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ లో ఉంటుంది. మా హీరోయిన్ సిజ్జా రోజ్ చాలా హార్డ్ వర్క్ చేసింది. సినిమా కోసం తెలుగు కూడా నేర్చుకుంది. ఈ సినిమా ప్రొడక్షన్ డిజైన్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మా సినిమా టీజర్ లాంచ్ చేసిన డైరెక్టర్ హను గారికి ధన్యవాదాలు. ఈ సినిమా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో ఉంటుంది. అందరికీ నచ్చుతుంది. బ్లాక్ బస్టర్ కొడుతున్నాం. ఇది నా ప్రామిస్'అన్నారు.

హీరో విజయరామరాజు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా టీజర్ ని లాంచ్ చేసిన హను గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. టీజర్ చూసిన ప్రతి ఒక్కరూ చాలా అద్భుతంగా ఉందని చెబుతున్నారు. ఇది చాలా ఆనందాన్నిచ్చింది. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరూ చాలా అద్భుతమైన వర్క్ చేశారు. మ్యూజిక్. విజువల్స్ ఇవన్నీ కూడా నెక్స్ట్ లెవెల్ లో ఉంటాయి. హీరోయిన్ సిజ్జా ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసింది. ఈ సినిమాతో తనకు మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను. అజయ్ గారు, దయ గారు, అజయ్ ఘోస్ గారు వీళ్లంతా కూడా మా సినిమాకి ప్లస్ అయ్యారు. మా నిర్మాత శ్రీని గారు ఎక్కడ కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని అద్భుతంగా రూపొందించారు. నేను ఏడాదిన్నర పాటు ప్రో కబడ్డీ టీమ్స్ తో ట్రావెల్ అయ్యి రియల్ గా గేమ్ నేర్చుకుని ఈ సినిమా చేయడం జరిగింది. బాడీ ట్రాన్స్ఫర్మేషన్ కోసం సిక్స్ ప్యాక్ చేయాల్సి వచ్చింది. ఇవంతా మా డైరెక్టర్ గారు మా నిర్మాత సపోర్ట్ తోనే సాధ్యమైంది. మాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన మా నిర్మాతకి ధన్యవాదాలు. నా జీవితంలో గుర్తుండిపోయే సినిమా ఇది. ఇంత మచి క్యారెక్టర్ ఉన్న సినిమా రావడం చాలా అరుదు. మా డైరెక్టర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఈ సినిమాలో నేను ఏదైనా పర్ఫామెన్స్ చేశానంటే అది మా డైరెక్టర్ గారి వల్లే. ఆయన అద్భుతంగా మలుచుకున్నారు. చాలా డెడికేటెడ్ డెడికేషన్ తో ఈ సినిమా తీశారు. నిరంతరం సినిమా కోసమే తపించారు. ఈ సినిమా క్రెడిట్ అంతా ఆయనకే దక్కుతుంది. చాలా మంచి సినిమాది. చాలా కష్టపడి చేశాం. మీరందరూ సపోర్ట్ చేసి ముందుకు తీసుకువెళ్తారని మనస్ఫూర్తిగాకోరుకుంటున్నాను అందరికీ థాంక్యు'అన్నారు

ప్రొడ్యూసర్ శ్రీని గుబ్బల మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. ఈ సినిమా కథ చెప్పినప్పుడు గానీ తీస్తున్నప్పుడు గానీ ఎక్కడ కూడా డ్రాప్ అయినట్లు అనిపించలేదు. అందుకే ప్రొడక్షన్ లో కూడా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని చేయడం జరిగింది. విజయ్ ట్రాన్స్ఫర్మేషన్ అయ్యారు. ఆయన హార్డ్ వర్క్ టీజర్ లో మీరందరూ చూశారు. చాలా అద్భుతమైన విజువల్స్, ఎమోషన్స్, కథ ఉన్న సినిమా ఇది. అజయ్ గారు కోచ్ గా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. అలాగే హీరోయిన్ సిజ్జా రోజ్ గారు చాలా నేచురల్ గా ఈ క్యారెక్టర్ ని చేశారు. అందరూ కూడా మీ ఇంట్లో ఒక అమ్మాయిగానే భావిస్తారు. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాకి మీరంతా సపోర్ట్ చేయాలని కోరుతున్నాను'అన్నారు.

హీరోయిన్ సిజ్జా రోజ్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా. మీ అందరి సపోర్ట్ కావాలి. ఇది ఒక ఐదేళ్ల జర్నీ. చాలా ప్యాషన్ తో పనిచేసాం. చాలా హార్డ్ వర్క్ చేశాం. మా నిర్మాత ఎంతగానో సపోర్ట్ చేశారు. ఆయన సపోర్ట్ లేకపోతే ఈ సినిమా అయ్యేది కాదు. మా డైరెక్టర్ గారు తన విజన్ ని అద్భుతంగా చూపించారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుంది'అన్నారు.

యాక్టర్ దుర్గేష్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ సినిమాలో అవకాశం రావడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా కోసం ఎంతగానో కష్టపడ్డారు. చాలా ఫ్యాషన్ తో ఈ సినిమా చేశారు. ఎక్కడ క్వాలిటీ కాంప్రమైజ్ కాకుండా తీశారు. విజయ్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేసాడు. మీ అందరి ఆశీర్వాదం కావాలి. ఈ సినిమాను తప్పకుండా అందరికీ నచ్చుతుందని కోరుకుంటున్నాను

మ్యూజిక్ డైరెక్టర్ విగ్నేష్ భాస్కరన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఎన్నో ఏళ్ల కృషికి ఫలితం ఈ సినిమా. అందరూ ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. ఒక మంచి ఎమోషనల్ జర్నీ ఇది. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు .బిగ్ స్క్రీన్ లో ఈ సినిమాని మీరందరు ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాను. అందరికీ థాంక్యు.

డిఓపి జగదీష్ మాట్లాడుతూ.. అర్జున్ చక్రవర్తి చాలా మంచి ఎక్స్పిరియన్స్. ఇంత మంచి సినిమాలో వర్క్ చేసినందుకు చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నాను. టీమ్ అందరికీ థాంక్యు. విజయ్ చాలా డెడికేషన్ తో ఈ సినిమాని చేశారు. డైరెక్టర్ గారు ఈ కథ చెప్పినప్పుడే చాలా ఇన్స్పిరేషన్ గా అనిపించింది. మా ప్రొడ్యూసర్ గారు చాలా సపోర్ట్ చేశారు .ఈ సినిమాకి ఎన్నో అవార్డులో వచ్చినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఆడియన్స్ సపోర్ట్ కూడా ఉంటుందని ఆశిస్తున్నాను. అందరికీ థాంక్యు'అన్నారు.

## స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, ఎస్ థమన్, నీరజా కోన, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుసు కదా నుంచి మ్యాజికల్ ఫస్ట్ సింగిల్ మల్లిక గంధ లాంచ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్



డ్రామా తెలుసు కదా, ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. థమన్ ఎస్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్ – మల్లికా గంధను లాంచ్ చేయడం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. మల్లికా గంధ లవ్ అండ్ మ్యూజికల్ మ్యాజిక్ తో మనసును తాకే అద్భుతమైన పాట. ట్యూన్, విజువల్స్ ప్రతీదీ ప్రేమ భావోద్వేగాలను బ్యూటీఫుల్ గా ప్రజెంట్ చేస్తోంది. థమన్ ఎస్ కంపోజిషన్ బ్రిలియంట్ గా వుంది. తంబురా, ఫ్లూట్ లాంటి ట్రెడిషనల్ వాయిద్యాల్ని మోడరన్ టచ్ లో వినిపించడం అదిరిపోయింది. సిద్ శ్రీరామ్ వాయిస్ మాటల్లో చెప్పలేనంత ఫీల్ ని ఇస్తుంది. అతని వాయిస్ లోని ఇంటెన్సిటీ పాటకి ఓ ప్రత్యేక స్టయిల్ ని తీసుకొచ్చింది. దర్శకురాలు నీరజా కోన, సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్ వి.ఎస్ కలిసి ప్రేమ ప్రపంచాన్ని తెరపై అద్భుతంగా మలిచారు. ప్రతీ ఫ్రేమ్ విజువల్ ఫీస్ట్ లా వుంది. సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా మధ్య ఉన్న కెమిస్ట్రీ, ఇద్దరి నేచురల్ బాడీ లాంగ్వేజ్ సాంగ్ కు మరింత బ్యూటీని యాడ్ చేశాయి. రొమాంటిక్ సీన్స్, జోష్ నింపే డ్యాన్స్ మూమెంట్స్ తో అదరగొట్టారు. లవ్ అండ్ మ్యూజికల్ సెలబ్రేషన్స్ కు ఇది పర్ఫెక్ట్ సాంగ్ గా నిలిచింది. ఈ మూవీలో మరో హీరోయిన్ గా శ్రీనిధి శెట్టి నటిస్తున్నారు. వైవా హర్ష కీలక పాత్రలో కనిపించనున్నాడు. నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్ల ఆర్ట్ డైరెక్షన్, కాస్ట్యూమ్స్ శీతల్ శర్మ. తెలుసు కదా సినిమా ఈ దీపావళి కానుకగా అక్టోబర్ 17న విడుదల కానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756